విలేఖరులు కావలెను
రాష్ట్ర వ్యాప్తముగా అన్ని జిల్లా లకు బ్యూరోలు, స్టాఫ్ రిపోర్టర్ లు, నియోజకవర్గ స్థాయి ఇంచార్జ్ లు, మండలముల వారిగా రిపోర్టర్ లు కావలెను.
(అనుభవము కలవారికి ప్రాధాన్యత కలదు)
పూర్తి వివరములకు : 6281086394 సంప్రదించగలరు
ఎడిటర్ చల్లా శ్రీకాంత్

RNI : APBIL/2023/86665

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక
ROYAL JOURNALISM

గుంటూరు, సంపుటి : 02 సంచిక : 10 | మంగళవారం 28 - 1 - 2025 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 వెల : రూ.2-00

GUNTUR VOL-02 ISSUE - 10 CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO 28 TUESDAY JANUARY 2025 PAGES : 8 Rs :2-00

# పాదయాత్ర... రాజకీయాల్లో ఎంబీఏ వంటిది: నారా లోకేశ్



అమరావతి: ఏపీ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ సాక్షి పత్రికపై పరువు నష్టం కేసులో ఇవాళ విశాఖ 12వ అదనపు జిల్లా న్యాయస్థానంలో క్రాస్ ఎగ్జామినేషన్ కు హాజరయ్యారు. వ్యక్తిగత కారణాలతో సాక్షి తరపు న్యాయవాది కోర్టుకు హాజరుకాకపోవడంతో విచారణ ఫిబ్రవరి 28కి వాయిదా పడింది. అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రి నారా లోకేశ్ మాట్లాడుతూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.

**యువగళం పాదయాత్రలో ఇచ్చిన ప్రతి హామీ నిలబెట్టుకుంటా**

నేను స్టాన్ ఫోర్డ్ యూనవర్సిటీలో ఎంబీయే చేశాను. స్టాన్ ఫోర్ట్ ఎంబీయే ఎందుకు? అనే ప్రశ్న ఉంటుంది. ప్రైవేటు రంగం నుంచి ఏదో ఒక సమయంలో రాజకీయాల్లోకి వస్తాను, అందుకే స్టాన్ ఫోర్డ్ ఎంబీయే ఎంచుకున్నాను. ఆ తర్వాత నాకు అర్థం అయింది ఏంటంటే... స్టాన్ ఫోర్డ్ ఎంబీయే బిజినెస్ కు మంచిదన్న విషయాన్ని గుర్తించాను. ఇక, పాదయాత్ర అనేది రాజకీయం కోసం. పాదయాత్రను రాజకీ యాల్లో ఎంబీఏ వంటిదని చెప్పుకోవచ్చు. పాద యాత్రలో ప్రజలకు దగ్గరంగా ఉంటాం. నేను ఆ విధంగానే యువగళం పాదయాత్ర చేసి ప్రజా సమ స్యలపై అవగాహన పెంచుకున్నాను. ప్రజా సమస్యలు తెలుసుకుని పరిష్కరిస్తున్నాం. యువగళం పాద యాత్రలో ఇచ్చిన ఒక్కో హామీని నిలబెట్టుకు ంటున్నాం. ఇచ్చిన ప్రతిహామీ నిలబెట్టుకుంటాం. యువగళం పాదయాత్ర తర్వాత నిరంతరం ప్రజల్లో ఉండాలనేది నా కోరిక. అందుకే ప్రజాదర్బార్ నిర్వహిస్తున్నా. వారి సమస్యలు పరిష్కరిస్తున్నాం.

# జగన్ బెయిల్ రద్దు పిటీషన్ పై తేల్చేసిన సుప్రీంకోర్టు..



అమరావతి: మాజీ ముఖ్యమంత్రి జగన్ కు సుప్రీంకోర్టులో బిగ్ రిలీఫ్ దక్కింది. జగన్ కేసులను వేరే రాష్ట్రానికి బదిలీ చేయాలని.. జగన్ బెయిల్ రద్దు చేయాలంటూ ఏపీ డిప్యూటీ స్పీకర్ రఘురామ రాజు సుప్రీం లో పిటీషన్లు దాఖలు చేసారు. సుదీర్ఘ విచారణ అనంతరం ఈ రోజు సుప్రీంకోర్టు ధర్మాసనం ఈ పిటీషన్ల పైన కీలక నిర్ణయం వెల్లడించింది. ఇదే సమయంలో పిటీషన్ల దాఖలు.. విచారణ పైన ఆసక్తి కర వ్యాఖ్యలు చేసింది. తాజా నిర్ణయం జగన్ కు ఊరట ఇవ్వనుంది.మాజీ సీఎం జగన్ పై రఘురామ రాజు దాఖలు చేసిన కేసుల్లో సుప్రీం కోరులో కీలక పరిణామాలు చోటు చేసుకున్నాయి. జగన్ కేసుల విచారణలో జాప్యం పై రఘురామ సుప్రీంను ఆశ్రయించారు.దీని పైన విచారణ చేసిన సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు ఇచ్చింది. జగన్ కేసులు ఇతర రాష్ట్రాలకు బదిలీ చేయాల్సిన అవసరం ఏంటని ప్రశ్నించింది. కేసులను మిమ్మల్ని పర్యవేక్షించమంటారా అంటూ అసహనం వ్యక్తం చేసింది. బెయిల్ రద్దుకు కారణాలు లేవని వ్యాఖ్యానించింది. రద్దు చేయాల్సిన అవసరం లేదని పేర్కొంది. పిటీషన్ ను డిస్మిస్ చేస్తామని పేర్కొనటంతో రఘురామ తరపు న్యాయవాది తమ పిటీషన్ ఉప సంహరించుకుంటున్నట్లు వెల్లడించారు. దీంతో, జగన్ బెయిల్ రద్దు .. జగన్ కేసుల విచారణ మరో రాష్ట్రానికి బదిలీ చేయాలనే పిటీషన్ల విషయంలో జగన్ కు ఇప్పుడు బిగ్ రిలీఫ్ దక్కింది. ఈ పిటీషన్ పైన విచారణ చేసిన జస్టిస్ నాగ రత్న, జస్టిస్ సతీష్ చంద్ర శర్మల ధర్మాసనం ఈ రోజు ఆదేశాలు జారీ చేసింది. జగన్ కేసుల్లో గత 12 ఏళ్ల కాలంగా విచారణ ముందుకు వెళ్లటం లేదని రఘురామ తన పిటీషన్ లో పేర్కొన్నారు. ఈ కేసులో జగన్ తో పాటుగా సీబీఐ వాదనలు ధర్మాసనం పరిగణలోకి తీ సుకుంది. కేసుల వివరాలు.. విచారణ స్థితిని వివరిస్తూ సీబీఐ కోర్టులో అఫిడవిట్ దాఖ లు చేసింది. ఇక, సుప్రీం కోర్టులో ఇప్ప డు రఘురామ తన పిటీషన్లను విత్ డ్రా చేసుకో వటంతో జగన్ కు భారీ ఊరట దక్కింది.

# అమెజాన్... ఇలాగైతే ఎలా...?: పవన్ కల్యాణ్

అమరావతి:ప్రముఖ ఈ-కామర్స్ పోర్టల్ అమెజాన్ లో గిఫ్ట్ కార్డుల అంశంపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అసంతృప్తి వ్యక్తం చేశారు. అమెజాన్ గిఫ్ట్ కార్డుల్లో డబ్బు జమ చేయడం చాలా సులభమైన ప్రక్రియ అని, జమ చేసేటప్పుడు ఎలాంటి ఇబ్బందులు ఉండవని తెలిపారు. మీ క్రెడిట్/డెబిట్ కార్డు వివరాలు కానీ, లేదా యూపీఐ సమాచారం కానీ ఎంటర్ చేస్తే సరిపోతుందని పేర్కొన్నారు. కానీ, కాలపరిమితి ముగిసిపోయిన గిఫ్ట్ కార్డ్ నుంచి డబ్బులు వెనక్కి తీసుకోవడమే అసలు సమస్య అని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. గిఫ్ట్ కార్డులో డబ్బు జమ చేయడానికి మాత్రం ఎక్కడా కష్టపడాల్సిన అవసరం లేదని, కానీ కాలం చెల్లిన గిఫ్ట్ కార్డు నుంచి డబ్బు రికవరీ చేయడం మాత్రం అత్యంత కష్టమైన ప్రక్రియ అని అభిప్రాయపడ్డారు. యూజర్లు కస్టమర్ కేర్ ను కాంటాక్ట్ చేయాలి... వారి పరిస్థితిని వివరించాలి... ఆ తర్వాత ఎంతో సంక్లిష్టమైన సుదీర్ఘమైన ప్రక్రియను పూర్తి చేయాలి అని పవన్ వివరించారు. "కాలపరిమితి ముగిసిన గిఫ్ట్ కార్డు నుంచి డబ్బును వెనక్కి తీసుకునే ప్రక్రియ ఎందుకు సులభంగా, సరళతరంగా ఉండకూడదు? గిఫ్ట్ కార్డులో మనం ఉపయోగించుకోకుండా ఉన్న బ్యాలెన్స్ ఆటోమేటిగ్గా మన ప్రధాన ఖాతాలోకి గానీ, అమెజాన్ అకౌంట్ కు లింక్ అయి ఉన్న బ్యాంకు ఖాతాలోకి గానీ ట్రాన్స్ఫర్ అయితే బాగుంటుంది. తద్వారా ఎంతో సమయం ఆదా అవడమే కాదు... యూజర్లు తమ గిఫ్ట్ కార్డుల్లోని నగదును కోల్పోకుండా ఉంటారు. ఈ-కామర్స్ వేదికలు తప్పనిసరిగా సులభతరమైన, పారదర్శ కమైన, న్యాయమైన విధానాలను తీసుకురావాలి. యూజర్లకు కష్టం కలిగించని రీతిలో పరిష్కార మార్గాలు ఉంటే కోట్లాది మంది యూజర్లలో ఈ-కామర్స్ పోర్టళ్లపై నమ్మకాన్ని పెంచుతుంది. అందుకే, కోట్లాది మంది యూజర్లు ఎదుర్కొంటున్న గిఫ్ట్ కార్డుల సమస్యను పరిష్కరించేందుకు సులువైన మార్గాన్ని అన్వేషించాలని అమెజాన్ ను కోరుతున్నా" అంటూ పవన్ తన వ్యక్తిగత సోషల్ మీడియా ఖాతాలో పోస్టు పెట్టారు. అంతేకాదు, తన పోస్టుకు కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ను, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాను కూడా ట్యాగ్ చేశారు.



# మాట తప్పడం ఇష్టంలేక ప్రజలకు వాస్తవం చెబుతున్నా: సీఎం చంద్రబాబు

అమరావతిఏపీ ముఖ్యవ ంత్రి చంద్రబాబు రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై కీలక వ్యాఖ్యలు చేశారు. వైసీపీ పాలనలో ఏపీ ఆర్థిక పరిస్థితి బీహార్ కంటే దారుణంగా తయారైందని విమర్శించారు. విశాఖ ఉక్కు, అమరావతి, పోలవరం ప్రాజెక్టులకు కేంద్రం నిధులు ఇచ్చిందని వెల్లడించారు. డబ్బులు ఉంటే పథకాల అమలుకు క్షణం కూడా ఆలోచించనని చంద్రబాబు పేర్కొన్నారు. అలాగని, కేంద్రం ఇచ్చిన నిధులను మళ్లించలేనని స్పష్టం చేశారు. మాట తప్పడం ఇష్టం లేక ప్రజలకు వాస్తవం చెబుతున్నానని, ఆర్థిక పరిస్థితి ఏమీ బాగాలేదని, ఆర్థిక పరిస్థితి పుంజుకోగానే పథకాలు అమలు చేస్తామని చెప్పారు. అప్పు చేసి అయినా సరే ఇచ్చిన మాట నిలబెట్టుకుంటాం... తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ వంటి పథకాలను అమలు చేస్తామని తెలిపారు. ఐదేళ్ల విలువైన సమయాన్ని ఏపీ కోల్పోయిందని, 2019 నాటి వృద్ధి రేటు కొనసాగి ఉంటే రాష్ట్ర సంపద పెరిగేదని అన్నారు. గత ప్రభుత్వ పాలన ఫలితంగా రూ.9.5 లక్షల కోట్ల అప్పులు, వాటికి వడ్డీలు చెల్లించాల్సి వస్తోందని వివరించారు. ఇప్పుడిప్పుడే అన్ని వ్యవస్థలను గాడిలో పెడుతున్నామని చంద్రబాబు తెలిపారు. సంక్షేమ పథకాల అమలులో ఎప్పుడూ వెనుకడుగు వేయబోమని ఉద్ఘాటించారు.

### గ్రామీణ ప్రాంత విద్యార్థులు కూడా మిగిలిన వారితో ...

# చదువులో పోటీ పడాలలి: మంత్రి గొట్టిపాటి




**అద్దంకి ప్రభుత్వ పాఠశాల విద్యార్థినులకు ఉచితంగా సైకిళ్ల పంపిణీ**

**విద్యార్థుల విద్యాభ్యాసానికి ఇబ్బంది లేకుండా మంత్రి గొట్టిపాటి చర్యలు**

**6,7,8,9 తరగతుల వారికి త్వరలోనే మరో 10 వేల సైకిళ్ల పంపిణీకి ప్రణాళిక**



రాయల్ జర్నలిజం(అద్దంకి) జనవరి 27: నియోజకవర్గంలో అద్దంకి లోని గ్రామీణ ప్రాంత విద్యార్థులను చదువుల వైపు ప్రోత్సహించేలా మంత్రి గొట్టిపాటి రవి కుమార్ మరో కీలక ముందడుగు వేశారు. సుదూర ప్రాంతాల నుంచి చదువుకునేందుకు అద్దంకి పట్టణానికి వస్తున్న పేద విద్యార్థినులకు సైకిళ్లను పంపిణీ చేశారు. విద్యార్థినులు ఎటువంటి ఇబ్బందీ లేకుండా తమ చదువులు కొనసాగించాలని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆకాంక్షించారు. అద్దంకి ప్రభుత్వ పాఠశాలకు చెందిన 8,9 తరగతుల బాలికలకు సోమవారం స్థానిక ప్రభుత్వ పాఠశాలలో మంత్రి గొట్టిపాటి ఉచితంగా సైకిళ్లను పంపిణీ చేశారు. సొంత నిధులు, నెదర్లాండ్స్ రోటరీ క్లబ్ తో పాటు కొందరు దాతల సహాయంతో విద్యార్థినులకు సైకిళ్లను అందజేశారు. విద్యార్థినులకు సైకిళ్లను అందజేసిన అనంతరం మంత్రి గొట్టిపాటి మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంత విద్యార్థులు కూడా మిగిలిన వారితో చదువులో పోటీ పడాలని అభిలషించారు. రాష్ట్రంలో అత్యంత వెనుకబడిన ప్రకాశం జిల్లాలో ఎక్కువ మంది పేదలు ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యాభ్యాసం చేస్తుంటారని వెల్లడించారు. అటువంటి వారు స్కూల్ కు రావాలన్నా సరైన రవాణా సదుపాయాలు లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. రవాణా సదుపాయం లేక చదువులు ఆగకూడదన్న మంత్రి గొట్టిపాటి... అద్దంకి నియోజకవర్గ పరిధిలో ఉన్న సుమారు 40 ప్రభుత్వ పాఠశాలల బాలికలకు సైకిళ్లను ఉచితంగా అందిస్తామని ప్రకటించారు. మంత్రి గొట్టిపాటి ఔదార్యానికి... విద్యార్థులు తమ కరతాళధ్వనులతో హర్షం వ్యక్తం చేశారు.

**రూ.5 కోట్ల వ్యయంతో ఏడాదిలో 10 వేల సైకిళ్ల పంపిణీ**

ప్రస్తుతం 8,9 తరగతుల బాలికలకు సైకిళ్లు ఇచ్చామని తెలిపిన మంత్రి గొట్టిపాటి రవికుమార్..., ఇక్కడకు వచ్చిన తరువాత 6,7 తరగతుల విద్యార్థినులకు సైకిళ్ల అవసరాన్ని గుర్తించి వారికి కూడా 20 రోజుల్లో అందజేస్తామని హామీ ఇచ్చారు. అద్దంకి నియోజకవర్గ పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల బాలికలకు సుమారు 10 వేల సైకిళ్లు అవసరమని గుర్తించి.. వాటిని కూడా ఏడాదిలో అందజేస్తామని ప్రకటించారు. రోటరీ క్లబ్ నెదర్లాండ్స్ వారి సహాయం, దాతల సహకారంతో పాటు సొంత నిధులతో నియోజకవర్గ బాలికలందరికీ సైకిళ్లను సమకూర్చుతామని ఆయన హామీ ఇచ్చారు. అందరికీ సైకిళ్లు అందజేయడానికి సుమారు రూ. ఐదు కోట్లకు పైగా వ్యయం అవుతుందని., సంవత్సరంలోపు అందరికీ సైకిళ్లను అందజేస్తామని మంత్రి గొట్టిపాటి స్పష్టం చేశారు. అదే విధంగా అద్దంకి ప్రభుత్వ పాఠశాలలో మరో ఐదు తరగతి గదులు కావాలని పాఠశాల యాజమాన్యం కోరారని, విద్యార్థులకు ఇబ్బంది లేకుండా తరగతుల నిర్వహణకు మరో ఐదు గదులను త్వరలోనే అందుబాటులోకి తెస్తామని మంత్రి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో అసిస్ట్ డైరెక్టర్ జాస్తి రంగారావు, రోటరీ క్లబ్ నెదర్లాండ్స్ ప్రతినిధులు లియో జ్వాగ్ మేకర్, కీస్ వాన్డెన్ బెర్గ్, కోన్ వెస్సర్ తో పాటు వివిధ శాఖల అధికారులు, పాఠశాల విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రజా సమస్యల పరిష్కార వేదికలో నేడు 121 అర్జీలు నమోదు



రాయల్ జర్నలిజం(బాపట్ల) జనవరి 27: ప్రజా సమస్యల పరిష్కార వేదికలో నమోదయ్యే అర్జీలను పరిష్కరించడంపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ సారించాలని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ సోమవారం స్థానిక కలెక్టరేట్ లో నిర్వహించారు. మా సమస్యలు పరిష్కరించండంటూ బాధితులు అర్జీల ద్వారా జిల్లా కలెక్టర్ కి విన్నవించారు. వినతిపత్రాలను పరిశీలించిన కలెక్టర్ కొన్నింటికి అక్కడికక్కడే పరిష్కార మార్గం చూపారు. పీజీఆర్ఏస్ లో 121 అర్జీలు నమోదు అయ్యాయి. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో వచ్చిన అర్జీలకు అధికారులు నాణ్యమైన పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. రెవెన్యూ సదస్సు, సర్వే గ్రామ సభలలో వచ్చిన అర్జీలలో 3400 అర్జీలు ఆడిటింగ్ కు ఉన్నాయన్నారు. వాటిని పరిశీలించి 100% పరిష్కరించాలని అన్నారు. నిజాంపట్నం, మార్టూరు, కారంచేడు, జె పంగులూరు, భట్టిప్రోలు, చీరాల మండలాలలో అర్జీలు సక్రమంగా ఆడిటింగ్ జరగడంలేదన్నారు.వాటిని పరిష్కరించకపోవడం పై ఆయన ఆరా తీశారు. పెండింగ్ అర్జీలపై పూర్తిస్థాయిలో ఆడిట్ చేయాలని, గడువులోగా పరిష్కరించాలని వీక్షణ సమావేశం ద్వారా మండల అధికారులను ఆదేశించారు. బాపట్ల, రేపల్లె, చీరాల రెవెన్యూ డివిజన్ పరిధిలో అర్జీల పరిష్కారం పై ఒక టీం ని ఏర్పాటు చేసుకోవాలని ఆర్డీవో లను ఆదేశించారు. ఆయా శాఖలలో పెండింగ్ లో ఉన్న అర్జీలను వెనువెంటనే పరిష్కరించుటకు చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు, హైటీ కార్యక్రమానికి హాజరుకాని అధికారులపై జిల్లా కలెక్టర్ ఆగ్రహం వ్యక్తంచేశారు. జాతీయ పండుగ పట్ల నిర్లప్తంగా వ్యవహరించడం క్షమార్హులని అన్నారు. అధికారులు స్టాల్స్ ఏర్పాటు చేశారు కానీ అందులో ఆయా శాఖల అధికారులు లేకపోవడం మంచి పద్ధతి కాదని అన్నారు. గణతంత్ర దినోత్సవానికి గైర్హాజరైన అధికారులపై చర్యలు తీసుకుంటామన్నారు. వేడుకలకు హాజరైన అధికారులను ఆయన అభినందించారు. జిల్లా అభివృద్ధి సమీక్ష సమావేశం ఈనెల 28వ తారీఖున ఉదయం 11 గంటలకు స్థానిక జిల్లా



కలెక్టరేట్ లోని వీక్షణ సమావేశ మందిరంలో నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. అధికారులందరూ ఉదయం 10.30 గంటలకు హాజరుకావాలని తెలిపారు. ఆయా శాఖల జిల్లా అధికారులు నివేదికను, పిపిటి రూపంలో అందజేయాలన్నారు. జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులకు వివరించేటప్పుడు నివేదిక కు, పి పి టి కు తేడా లేకుండా అధికారులను జాగ్రత్త వహించాలన్నారు. మంత్రులు అడిగే ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చేలా సమగ్ర సమాచారంతో అధికారులు సిద్ధంగా ఉండాలన్నారు. బాపట్ల కు 20 సూత్రాల చైర్మన్ లంక దినకర్ ఈనెల 30వ తారీఖున వస్తున్నారని కలెక్టర్ అన్నారు. ఉదయం 10.30 గంటలకు కలెక్టరేట్లో కేంద్ర పథకాల అమలుపై సమీక్ష సమావేశం నిర్వహిస్తారని తెలిపారు. అందుకు సంబంధించి అధికారులు ఆయా పథకాల అమలు తీరుపై నివేదిక తయారు చేయాలన్నారు. పి పి టి ద్వారా చైర్మన్ కు వివరించాలన్నారు. పథకాల అమలులో జిల్లా ప్రగతిని చూపేలా వివరాలు ఇవ్వాలన్నారు. ముఖ్యమంత్రివర్యులు మూడోదఫా కలెక్టర్ల కాన్ఫరెన్స్ ఫిబ్రవరి రెండో వారంలో జరుగుతుందని అధికార సమాచారం అందినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. గతంలో రెండు కాన్ఫరెన్స్ లలో 36 శాఖల పై రెండు రోజులు పాటు సమీక్ష జరగడం వలన జిల్లాపై పూర్తిగా వివరించే అవకాశం లభించలేదని అన్నారు. ప్రస్తుతం 36 శాఖల సెక్రటరీలు ప్రజెంటేషన్ అంశాలను తయారు చేసి ముందుగా జిల్లా కలెక్టర్లకు అందజేస్తారని అన్నారు. ఈ నేపథ్యంలో సమస్యలు చెప్పుకోవడానికి, జిల్లా గురించి వివరించడానికి అవకాశం కల్పిస్తారని అన్నారు. అభివృద్ధి కార్యక్రమాలు, తీసుకుంటున్న చర్యలతో జిల్లా మొదటి స్థానంలో ఉంచేందుకు అధికారులు కృషి చేయాలన్నారు. అధికారులు స్పందించకపోతే చర్యలు తీసుకుంటామని తెలిపారు. డేటా తయారు చేసే క్రమంలో సంబంధిత శాఖల ఉన్నతాధికారులతో చర్చించి లోటుపాట్లు లేకుండా నివేదిక సిద్ధం చేసుకోవాలన్నారు. ఆయా శాఖల అభివృద్ధి పనుల కోసం భూసేకరణ పై రెవెన్యూ డివిజన్ అధికారి,జిల్లా రెవెన్యూ అధికారి మరియు జిల్లా సంయుక్త కలెక్టర్ లతో చర్చించి పరిష్కరించుకోవాలని అన్నారు. విశేష సేవలు అందిస్తున్న రెడ్



క్రాస్ సంస్థలో సభ్యత్వ నమోదును లక్ష్యాలను బాపట్ల, చీరాల మున్సిపల్ కమిషనర్లు చేరుకున్నారని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా బాపట్ల మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డిని జిల్లా కలెక్టర్ శాలువాతో సత్కరించారు. ప్రతి మండలంలో 50 మందికి తగ్గకుండా ఎండిఓలు సభ్యత్వ నమోదు చేయించాలన్నారు. ఇంటింటా సంక్రమించని వ్యాధుల పై ప్రతి మండలంలో, గ్రామాలలోనూ ఎం పీ హెచ్, ఏఎన్ఎంలు సర్వే నిర్వహిస్తున్నారని అన్నారు. అందుకుగాను ఆయా వైద్య సిబ్బందికి ఇతర విధులను కేటాయించకుండా మండల అధికారులు జాగ్రత్త వహించాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్, జిల్లా రెవెన్యూ అధికారి డి.గంగాధర్ గౌడ్, రెవెన్యూ డివిజనల్ అధికారి పి గ్లోరియా, రెడ్ క్రాస్ సంస్థ చైర్మన్ నారాయణ బట్టు, జిల్లా అధికారులు, పాల్గొన్నారు.

# తెలుగువారికి గర్వకారణం....

ఏలూరు,)జనవరి 27: నాటి వైసిపి అరాచక పాలనపై సమరశంఖం పూరించి యువగళం పేరుతో మొక్కవోని దీక్షతో రాష్ట్ర ఐటి శాఖామంత్రి నారా లోకేష్ చేసిన పాదయాత్ర పార్టీ కార్యకర్తల్లో కొత్త ఉత్సాహాన్ని నింపడంతో పాటూ, రాష్ట్ర ప్రజల్లో భవిష్యత్తుపై పూర్తి భరోసా నింపిందని ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి అన్నారు. యువగళం పాదయాత్ర రెండేళ్ళు పూర్తిచేసుకున్న సందర్భంగా ఏలూరు పవర్ పేటలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వేడుకల్ని ఘనంగా నిర్వహించారు. భారీ కేక్ కట్ చేసిన ఎమ్మెల్యే చంటి,, నారా లోకేష్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ యువగళం పాదయాత్ర ప్రారంభం నుంచి రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటయ్యేంత వరకూ జరిగిన పరిణామాలను వివరించారు. నాటి సైకో పాలకులు పాదయాత్రను ఆపేందుకు చేసిన ప్రతి ప్రయత్నానికి రాష్ట్ర మంత్రి నారా లోకేష్ ఎంతో ధైర్యంతో ఎదురొడ్డి పోరాడారని గుర్తుచేశారు. చివరకు తన తండ్రి, అప్పటి ప్రతిపక్ష నేత, ముఖ్యమంత్రి చంద్రబాబును అక్రమంగా అరెస్ట్ చేస్తే పాదయాత్ర ఆగుతుందని ఆరాటపడిన వైసిపి దుర్మార్గ పాలకులపై వెనక్కు తగ్గకుండా అలుపెరగని పోరాటం చేసిన నారా లోకేష్,, పార్టీ కార్యకర్తల్లో స్ఫూర్తిని, ప్రజల్లో, యువతలో భవిష్యత్తుపై ఆశలని నింపారని కొనియాడారు.

# స్విమింగ్‌లో 4 మెడల్స్ సాధించిన కానిస్టేబుల్ నాగ బ్రహ్మారెడ్డి...

## అబినందించిన జిల్లా ఎస్పీ తుషార్ డూడి



రాయల్ జర్నలిజం(బాపట్ల) జనవరి 27: పోలీస్ సిబ్బంది క్రీడలలో కూడా సత్తాచాటాలని, క్రీడలలో ప్రతిభ కనబరిచిన వారిని ప్రోత్సహిస్తామని జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్ తెలిపారు. జనవరి 27 న సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో బాపట్ల జిల్లా చుండూరు పోలీస్ స్టేషన్ కానిస్టేబుల్ నాగ బ్రహ్మారెడ్డిని జిల్లా ఎస్పీ అభినందించి స్విమ్మింగ్ లో సాధించిన మెడల్స్ ను, ప్రశంసా పత్రాలు అందజేశారు. బాపట్ల జిల్లా చుండూరు పోలీస్ స్టేషన్లో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న పిట్టు నాగ బ్రహ్మారెడ్డి 2025 జనవరి నెలలో గుజరాత్ రాష్ట్రంలోని పోరుబందర్ లో జాతీయ స్థాయిలో జరిగిన "ఆల్ ఇండియా సీ స్విమ్మింగ్ కాంపిటీషన్" లో 2 కిలోమీటర్ల దూరాన్ని 40 నిమిషాలలో, 5 కిలోమీటర్ల దూరాన్ని 2 గంటల 2 నిమిషాలలో ఈదుకుంటూ వెళ్లి సత్తా చాటాడు. గత సంవత్సరం నవంబర్ నెలలో స్విమ్మింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో కర్ణాటక రాష్ట్రంలోని ఉడిపి లో జరిగిన "4వ నేషనల్ ఓపెన్ వాటర్ ఛాంపియన్షిప్" పోటీలలో 5 కిలోమీటర్ల దూరాన్ని 1 గంట 34 నిమిషాలలో ఈది సిల్వర్ మెడల్ పొందినాడు. గత సంవత్సరం డిసెంబర్ నెలలో మహారాష్ట్ర స్టేట్ అమెచ్యూర్ అక్వాటిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మాల్వాన్ లోని చివల్ బీచ్ లో జరిగిన "10 కిలోమీటర్ల ఓపెన్ సి స్విమ్మింగ్ రేస్" ను 2 గంటల 7 నిమిషాలలో పూర్తి చేసి జాతీయ స్థాయిలో బాపట్ల జిల్లా పోలీస్ శాఖ ఖ్యాతిని విస్తరించాడు. స్విమ్మింగ్ లో మొత్తం 4 మెడల్స్ సాధించాడు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ చుండూరు కానిస్టేబుల్ పిట్టు నాగ బ్రహ్మారెడ్డి స్విమ్మింగ్ పోటీలలో జాతీయ స్థాయిలో సత్తాచాటి 4 మెడల్స్ గెలిచి జిల్లా ఖ్యాతి జాతీయ స్థాయిలో ఇనుమడింపజేయడం ఏంతో సంతోషంగా ఉందన్నారు. అంతర్జాతీయ స్థాయిలో జరిగే క్రీడా పోటీలలో పాల్గొని సత్తాచాటాలని ఎస్పీ ఆకాక్షించారు. పోలీస్ శాఖ విధులు ఎంతో ఒత్తిడితో కూడుకుని ఉంటాయన్నారు. పోలీస్ విధులలో విశ్రాంతి సమయం అనేది ప్రత్యేకంగా ఉండదని శాంతి భద్రతల సమస్యలు ఎదురైతే వాటిని అడ్డుకొనేందుకు పోలీస్ సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలన్నారు. క్రీడల ద్వారా మానసిక ఒత్తిడిని సులభంగా జయించవచ్చునన్నారు. అంతేకాకుండా క్రీడల వలన శరీరం దృఢంగా తయారవడంతోపాటు ఆరోగ్యంగా ఉంటారన్నారు. పోలీస్ శాఖలో విధులు నిర్వహించేవారు బ్రహ్మారెడ్డిని ఆదర్శంగా తీసుకొని క్రీడా పోటీలలో పాల్గొని సత్తా చాటాలని పిలుపునిచ్చారు. క్రీడలలో మంచి ప్రతిభ కలిగిన పోలీస్ అధికారులను సిబ్బందిని ప్రోత్సహిస్తామని ఎస్పీ తెలిపారు.

# ఎన్టీఆర్ ఆశీస్సులు చంద్రబాబు స్ఫూర్తితో ప్రజలకు మరిన్ని సేవా కార్యక్రమాలు అందజేస్తా... ఏలూరి



రాయల్ జర్నలిజం(బాపట్ల) జనవరి 27: పర్చూరు శాసనసభ్యులు ఏలూరి సాంబశివరావు తెలుగు ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. ఆదివారం ఎమ్మెల్యే ఏలూరి జన్మదిన వేడుకలు కన్నుల పండుగగా జరిగాయి. ఈ వేడుకల నేపథ్యంలో ఎమ్మెల్యే ఏలూరికి రెండు తెలుగు రాష్ట్రాలతోపాటు విదేశాల నుంచి పలువురు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే ఏలూరికి తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు కూటమి నేతలు పలువురు ప్రజా ప్రతినిధులు అధికారులు శుభాకాంక్షలు తెలిపారు. పలువురు ప్రత్యక్షంగాను పరోక్షంగాను సోషల్ మీడియా వేదికగా ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే ఏలూరి బర్త్ డే వేడుకల సందర్భంగా పలు సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టి కనివిని ఎరుగని రీతిలో సేవా కార్యక్రమాలను విస్తృతం చేశారు. అలాగే ఎమ్మెల్యే ఏలూరి తన పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలిపేందుకు వచ్చేవారు కేకులు పుష్పగుచ్చాలు పూలమాలలు శాలువాలు తీసుకురావద్దని వాటి స్థానంలో విద్యార్థులకు అంగన్వాడి కేంద్రాలలో పుస్తకాలు పెన్నులు ఇవ్వాలని వాటి ఫోటోలు తనకు షేర్ చేయాలని పిలుపునిచ్చారు ఎమ్మెల్యే పిలుపుమేరకు ప్రజలు నాయకులు అధికారులు పుష్పగుచ్చాలు కేకుల స్థానంలో నోటు పుస్తకాలు పెన్నులు అందించి అభిమాన నాయకుడి నిర్ణయాన్ని స్వాగతించారు. ఈ నేపధ్యంలో ఎమ్మెల్యే ఏలూరి ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. నూతన విధానానికి శ్రీకారం చుట్టిన తనకు మద్దతుగా నిలిచి అమలు చేయడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. తన జన్మదిన వేడుకలకు హాజరై శుభాకాంక్షలు తెలిపిన మంత్రులకు ఎమ్మెల్యేలకు పేరుపే రునా ధన్యవాదాలు తెలిపారు. ప్రజలు చూపిన అభిమానాన్ని మద్దతుతో రెట్టించిన ఉత్సాహంతో ప్రజాసేవకు ప్రాధాన్యతనిస్తానని పేర్కొన్నారు. ప్రజాసేవే తన లక్ష్యమని పునరుద్ఘటించారు. తన జన్మదిన వేడుకల్లో వేలాదిగా పాల్గొని మెడికల్ క్యాంపులు కంటి వైద్య శిబిరం, దివ్యాంగుల సేవా కార్యక్రమాలను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. పర్చూరు నియోజకవర్గ ప్రజల ఆదరాభిమానాలు ఎన్నటికీ



## పిజిఆర్ఎస్ కార్యక్రమం ద్వారా వచ్చే అర్జీలు పరిష్కరించడంలో ..

# నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఉపేక్షించబోము: జిల్లా ఎస్పీ తుషార్ డూడి



రాయల్ జర్నలిజం(బాపట్ల) జనవరి 27: అర్జీ దారుల పట్ల సహృదయ భావనతో వ్యవహరించాలని జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్ పోలీస్ అధికారులకు సూచించారు. జనవరి 27న సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమాన్ని ఎస్పీ నిర్వహించారు. గత నెల గుండెకు శస్త్ర చికిత్స చేయించుకున్న బాపట్ల జిల్లా ఈపురుపాలెం గ్రామానికి చెందిన మురళి ప్రసాద్ అను వ్యక్తి నడవలేని స్థితిలో ఉండి విల్ చైర్ పై తన సమస్యను చెప్పుకోవడానికి జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయానికి వచ్చినాడు. అతడి పరిస్థితిని పోలీస్ అధికారుల ద్వారా తెలుసుకున్న ఎస్పీ మానవతా దృక్పథంతో వ్యవహరిస్తూ క్రింద ఉన్న అర్జీ దారుడి వద్దకు స్వయంగా వెళ్లి యోగ క్షేమాలు, శస్త్ర చికిత్స గురించిన వివరాలు అడిగి ఆరోగ్యం జాగ్రత్తగా చూసుకోవాలని సూచించారు. అతని సమస్యను కూలంకషంగా విని ఇచ్చిన అర్జీని పరిశీలించారు. చట్ట పరిధిలో సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని వారికి భరోసా ఇచ్చారు. ఇతర శాఖ అధికారులతో సమన్వ యంతో వ్యవహరిస్తూ సమస్యను చట్టపరిధిలో పరిష్కరించాలని సంబంధిత పోలీస్ అధికా రులను ఆదేశించారు. జిల్లా ఎస్పీ స్పందించిన తీరుపట్ల అర్జీ దారులు హర్షం వ్యక్తం చేశారు. అర్జీలు పునరావృతం కాకుండా చట్టపరిధిలో సంతృప్తికర రీతిలో పరిష్కరించాలని ఎస్పీ పోలీస్ అధికారులను ఆదేశించారు. అర్జీ దారుల పట్ల సహృదయ భావనతో వ్యవహరించినప్పుడే వారి సమస్య, వారు పడే ఆవేదన మనకు అర్థం అవుతుందన్నారు. అప్పుడే వేగంగా స్పందించి వారి సమస్యలు పరిష్కరించగలమన్నారు. పిజిఆర్ఎస్ కార్యక్రమం ద్వారా వచ్చే అర్జీలు నిర్ణిత గడువులోగా పరిస్కా రం చూపాలన్నారు. అర్జీ దారుల సమస్యలు పరిష్కరించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఉపేక్షించబోమని ఎస్పీ పోలీస్ అధికారులను హెచ్చరించారు. ఈ రోజు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమంలో వివిధ సమస్యల పరిష్కరానికి మొత్తం 51 అర్జీలు వచ్చినాయి. ఈ కార్యక్రమంలో సీసీఎస్ డిఎస్పీ జగదీష్ నాయక్, పిజిఆర్ఎస్ సెల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు, ఎస్.ఐ శ్రీనివాస్ ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM

# కోడిపందాలు, పేకాట, మట్కా వంటి జూదాలు నిర్వహిస్తే సహించేది లేదు: పట్టణ సి.ఐ రాంబాబు



రాయల్ జర్నలిజం(బాపట్ల) జనవరి 27: బాపట్ల పట్టణ పరిసర ప్రాంతాల్లో ఎవరైనా కోడిపందాలు, పేకాట, మట్కా వంటి జూదాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని పట్టణ సి.ఐ రాంబాబు హెచ్చరించారు. సోమవారం స్థానిక పట్టణ పోలీస్ స్టేషన్ నందు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ రాంబాబు మాట్లాడుతూ పట్టణం లోని రాజీవ్ గాంధీ కాలనీ వద్ద కోడిపందాలు నిర్వహిస్తున్నట్లు సమాచారం రావటం తో తమ సిబ్బంది తో ఆప్రాంతమునకు చేరుకొని కోడి పందెములు నిర్వహిస్తున్న ఎనిమిది మందిని అదుపులోనికి తీసుకొని మూడు కోడిపుంజులు, రూ.6080 లు నగదును స్వాధీనపరచుకొని వారిపై కేసు నమోదు చేసి నట్లుగా ఆయన వివరించారు.

# ద్విచక్ర వాహనం పై ప్రయాణించే ప్రతి ఒక్కరికీ "హెల్మెట్" తప్పనిసరి: డి.ఎస్.పి రామాంజనేయులు



రాయల్ జర్నలిజం(బాపట్ల) జనవరి 27: ద్విచక్ర వాహనం పై ప్రయాణించే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని బాపట్ల డిఎస్పి సీతారామాంజనేయులు సూచించారు. సోమవారం స్థానిక డిఎస్పి కార్యాలయం వద్ద నిర్వహి0చిన విలేకరుల




సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరి నెల ఒకటో తారీకు నుండి పట్టణం మరియు పల్లె గ్రామాల్లో సైతం ద్విచక్రవాహనం నడిపే వారి మాత్రమే కాకుండా వాహనం వెనుక కూర్చొని ప్రయాణించే వారు కూడా తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, హెల్మెట్ ధరించకుండా ద్విచక్ర వాహనం పై ప్రయాణించు వారెవరైనా సరే ఉపేక్షించేది లేదని బాపట్ల పట్టణ మరియు గ్రామీణ పోలీసులు వారిపై జరిమానా విధించడం జరుగుతుందని, పోలీసువారు కుడా అందుకు అతీతులు కారని వాహనం పై హెల్మెట్ ధరించకుండా ద్విచక్ర వాహనం పై ప్రయాణిస్తే వారిపై కుడా కేసు నమోదు చేసి జరిమానా విది0చడం జరుగుతుందని హెచ్చరించారు, ప్రజలు అందుకు సహకరించవలసినదిగా ఆయన కోరారు. ఈ కార్యక్రమములో పట్టణ సి.ఐ రాంబాబు, రూరల్ సి.ఐ శ్రీహరి మరియు శ్రీనివాసరావు లు పాల్గొన్నారు




# ప్రతి శనివారం ప్రభుత్వ కార్యాలయాలన్నీటిలో స్వచ్ఛత దివాస్ కార్యక్రమం పక్కాగా నిర్వహించాలి: జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి





రాయల్ జర్నలిజం(బాపట్ల) జనవరి 27: కలెక్టరేట్ ప్రతిపాదిత ప్రాంతం పరిరక్షణకు అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. కలెక్టరేట్ ప్రతిపాదిత ప్రాంతంలో కలెక్టర్ సోమవారం విస్తృతంగా పర్యటించారు. మధ్యాహ్నం మూడు నుంచి 4:40 గంటల వరకు ప్రాంతమంతా పరిశీలించారు. ప్రభుత్వ కార్యాలయాలన్నీటిలో ప్రతి శనివారం స్వచ్ఛత దివాస్ కార్యక్రమం పక్కాగా నిర్వహించాలన్నారు. చెత్తాచెదార0 ఉండరాదని, కార్యాలయాల ఆవరణం పరిశుభ్రంగా ఉంచుకోవాలని పలువురు అధికారులను ఆయన ఆదేశించారు. హెచ్ఆర్డిఏ భవనం, ఉద్యానవన విశ్వవిద్యాలయం శిక్షణ కేంద్రం, విస్తరణ శిక్షణా కేంద్రం, ఈటిసి కార్యాలయ భవనాలు, సిబ్బంది విశ్రాంతి గదులు, వసతి గ్రహాలు, వంటశాల, భోజనశాల, ఖజానా శాఖ, రిజిస్ట్రేషన్ శాఖల కార్యాలయాల భవనాలను ఆయన పరిశీలించారు. ఆడిట్ శాఖ, బాపట్ల పట్టణాభివృద్ధి సంస్థ కార్యాలయం, ఇంటెలిజెన్సి కార్యాలయం, డ్వామా, నైపుణ్యాభివృద్ధి సంస్థ, డి ఆర్ డి ఏ, పంచాయతీ శాఖ, అగ్నిమాపక, గృహ నిర్మాణ, మత్స్య శాఖ కార్యాలయాలను పరిశీలించారు. అనంతరం ఈటీసీకి చెందిన ఆరు క్వార్టర్స్ భవనాలు, నిరుపయోగంగా ఉన్న భవనాలు



వినియోగంలోకి తెచ్చేలా పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి, మున్సిపల్ ఇంజినీరింగ్ అధికారులతో మాట్లాడారు. 730 సర్వే నెంబర్లో భూమి వివరాలపై తక్షణమే నివేదిక ఇవ్వాలని ఆర్డీవోను ఆదేశించారు. కలెక్టరేట్ ప్రతిపాదిత ప్రాంతమైన 57.13 ఎకరాల భూమిని సర్వే చేసి సమగ్ర నివేదిక ఇవ్వాలని సర్వే ల్యాండ్స్ ఏడిని ఆదేశించారు. గోడ లేని ప్రాంతంలో శాశ్వతంగా ఫెన్సింగ్, లేదా ప్రహరీ గోడ నిర్మాణానికి ప్రతిపాదనలు తయారు చేయాలన్నారు. అంచనాలు వేసి తక్షణమే నివేదిక ఇవ్వాలని ఆయన చెప్పారు. పరిశుభ్రతలో నిర్లప్తంగా ఉండరాదని ఆయన సూచించారు. ఆయన వెంట జిల్లా రెవిన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, వివిధశాఖల జిల్లా అధికారులు, తదితరులు ఉన్నారు.

# మా భూమి ఆక్రమించారు, చంపుతామని బెదిరిస్తున్నారు న్యాయం చేయండి మహాప్రభో ....

## ప్రజా సమస్యల పరిష్కార వేదికలో కలెక్టర్, ఎస్పిలకు మొరపెట్టుకున్న బాధితులు: స్పందించిన జిల్లా కలెక్టర్, ఎస్పీ లు




రాయల్ జర్నలిజం(బాపట్ల) జనవరి 27: మా భూమిని ఆక్రమించి మా మీద ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు పెడతామని బెదిరిస్తూ దాడి చేసి కొట్టడమే కాకుండా చంపుతామని బెదిరిస్తున్నారని చీరాల మండలం ఈపురుపాలెం గ్రామానికి చెందిన పరిశా మురళీ ప్రసాద్, పరిశా రాధ దంపతులు సోమవారం కలెక్టర్, ఎస్పీ కార్యాలయాల్లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, ఎస్పీలకు మొరపెట్టుకున్నారు. మా మేనమామ వద్ద కొనుగోలు చేసిన వ్యవసాయ భూమి ఈపురుపాలెం రెవిన్యూ గ్రామ సర్వేనెంబర్ 186/4 నందలి య.01.00 వ్యవసాయ భూమిని 1997లో అగ్రిమెంట్ ద్వారా కొనుగోలు చేసిన వ్యవసాయ భూమి పరిసరాల నుండి వాడరేవు %-% పిడుగురాళ్ల జాతీయ రహదారి నిర్మాణం పనులు ప్రారంభమైన నేపథ్యంలో ఇక్కడ భూములు ధరలు మూడు రెట్లు పెరిగడంతో మాజీ కౌన్సిలర్లు శీలం శ్యామ్, పంచుమర్తి సాయిబాబ మా మేనమామ చంద్రశేఖర్ వద్ద కొనుగోలు చేసిన వేరే భూమికి సంబంధించిన డాక్యుమెంట్స్ ని అడ్డుపెట్టుకున దౌర్జన్యంగా ఆక్రమించి దాడి చేసి గాయపరిచారని బాధితుడు మురళీ ప్రసాద్ ఫిర్యాదులో పేర్కొన్నారు.మా భూమి ఆక్రమించి అక్రమంగా షెడ్ల నిర్మాణం చేపట్టి భూమి చుట్టూ ఇనుప కంచలు ఏర్పాటు చేసి, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు పెడుతున్నామని మమ్మల్ని మానసికంగా వేధింపులకు గురి చేసిన పరిస్థితులలో నా భర్త మురళీ ప్రసాద్ కు హార్ట్ స్ట్రోక్ రావడం వలన బైపాస్ సర్జరీ చేయవలసి వచ్చిందనీ కలెక్టర్, ఎస్పీల దగ్గర బాధితుడు ప్రసాద్ భార్య రాధ ఆవేదన వ్యక్తం చేశారు. ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీ నాయకుల చెంతన చేరి ప్రజలను వేధించి కులం పేరుతో సామాన్యులను బెదిరించి అక్రమ కేసులు బనాయించి ప్రజల ఆస్తులను లూటీ చేసి వేధింపులకు గురిచేసే నేర చరిత్ర కలిగి రౌడీ షీటర్ అయిన శీలం శ్యామ్, పంచుమర్తి సాయిబాబాలు కిరాయి రౌడీ మూకలను వెంటబెట్టుకుని మమ్మల్ని చంపుతామని బెదిరిస్తూ వ్యవసాయం చేసుకుని జీవిస్తున్న మా భూముల్ని అన్యాక్రాంతం చేసి నిత్యం మమ్మల్ని వేధింపులకు గురి




చేస్తున్న వారిపై క్రిమినల్ చర్యలు తీసుకుని మాకు ప్రాణరక్షణ కల్పించి, మాభూమిని మాకు ఇప్పించమని బాధిత దంపతులు జిల్లా కలెక్టర్, ఎస్పి ల యెదుట విలపించారు. బాధితుల గోడు విన్న జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి ఫిర్యాదుని పై తగు చర్యలు నిమిత్తం జిల్లా ఎస్పీకి సిఫార్సు చేస్తూ, బాధితులను జిల్లా ఎస్పీని కలవమని సూచించారు. అనంతరం బాధితుల సమస్యల పరిశీలిం చిన జిల్లా ఎస్పీ తుషార్ డూడి చీరాల డి.ఎస్.పి యం.డి మొయిన్ తో మాట్లాడి బాధితులపై దాడి చేసిన వారిపై క్రిమినల్ కేసు నమోదు చేసి బాధితులకు న్యాయం చేయ మని ఆదేశించినట్లు బాధితులు మీడియాకి తెలిపారు.


# తండ్రికి తగ్గ తనయుడిలా బడుగు బలహీన వర్గాల అభివృద్ధే నారా లోకేష్ లక్ష్యం.. వేగేశన





రాయల్ జర్నలిజం(బాపట్ల) జనవరి 27: ప్రపంచ దేశాలు ఆంధ్రప్రదేశ్ వైపు చూసేలా తెలుగుదేశం పార్టీ ప్రతి కార్యకర్త తలెత్తుకొని చేసేలా యువగళం పాదయాత్రతో చరిత్ర సృష్టించిన తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి,ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ,ఎలక్ట్రానిక్స్ మరియు కమ్యూనికేషన్స్, రియల్ టైం గవర్నెన్స్ మంత్రివర్యులు నారా లోకేష్ యువగళం పాదయాత్రకు నేటితో రెండేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా అభినందనలు తెలియజేస్తున్నాను అని బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ వేగేశన నరేంద్ర వర్మ రాజు అన్నారు. ఈ సందర్భంగా బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ వేగేశన నరేంద్ర వర్మ రాజు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయాలలో పెనుమార్పులకు కారణమైన ఈనాటి ప్రజా ప్రభుత్వం ఏర్పడటానికి... జగన్ వైసీపీ పార్టీ తుడిచిపెట్టుకు పోవడానికి సరిగ్గా రెండేళ్ల క్రితం ఇదే రోజున యువగళం తొలి అడుగు పడింది. ఎన్ని ఆటంకాలు ఎదురైనా, ఇబ్బందులు సృష్టించినా, అడ్డుకో వాలని కుట్రలు పన్నినా జనమే బలమై, బలగమై యువనేత నారా లోకేష్ యువగళం పాదయాత్ర జైత్రయాత్రగా నడిపిం చారు. చిత్తూరు జిల్లా కుప్పం నియోజ కవర్గం కుప్పంలోని శ్రీ వరదరా జస్వామి దేవస్థానం నుండి యువగళం పాదయాత్ర ప్రారంభమైంది. విశాఖ జిల్లా విశాఖపట్నం, అగనంపూడి లో పూర్తిచేశారు. 3,132 కిలోమీటర్లు, 226 రోజులు ఈ పాదయాత్ర సాగింది. నాటి వైసీపీ పాలకులు యువనేత యువగళం పాదయాత్రను అడ్డుకునేందుకు టీడీపీ నాయకులపై అనేక అక్రమ కేసులు పెట్టినా, రాళ్లు విసిరినా, దాడులు చేసినా అదరక, బెదరక యువగళం పాదయాత్రను ముందుకు తీసుకెళ్లారు. చివరకు కూటమి ఘన విజయానికి కీలకపాత్ర వహించారు. నారా లోకేష్ నేతృత్వంలో రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. నారా లోకేష్ ఆలోచనలకు యువత పెద్ద ఎత్తున ఆకర్షితులౌతున్నారు. నారా లోకేష్ పాదయాత్రలో ప్రజలు విన్నవించుకున్న సమస్యలను పరిష్కరి ంచేం దుకు ఆయన నిరంతరం కృషి చేస్తున్నారు. యువత భవిష్యత్తుకు,రాష్ట్ర అభివృద్ధికి ఆయన అన్ని విధాల పాటుపడుతున్నారు. తండ్రికి తగ్గ తనయుడిలా సీఎం చంద్రబాబు వలే మంత్రి నారా లోకేష్ ప్రతి క్షణం పేద, బడుగు, బలహీన వర్గాల అభివృద్ధే లక్ష్యంగా అడుగులు వేస్తున్నారు. విద్యా వ్యవస్థలో సమూల మార్పులు చేపట్టి విద్యార్థులను ఉన్నత మార్గంలో నడిపించేందుకు ప్రయత్నిస్తున్నారు. రాష్ట్రాన్ని ఐటీ హబ్ గా మార్చేందుకు ఏఐ టెక్నాలజీకి దేశంలో ఏపీని కేంద్రంగా మార్చేందుకు ఆయన చేస్తున్న కృషి హర్షణీయమని బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు కొనియాడారు.

# గడువులోగా అర్జీలను పరిష్కరించాలి: జేసీ రాహుల్ మీనా



కాకినాడ,రాయల్ జర్నలిజంజనవరి 27: ప్రజా ఫిర్యాదుల పరిష్కారం కార్యక్రమంలో అందిన అర్జీలను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కార నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమం(పీజీఆర్ఎస్) సోమవారం కాకినాడ కలెక్టరేట్ వివేకానంద హాలులో జరిగింది. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, జిల్లా రెవెన్యూ అధికారి జే వెంకటరావు, జెడ్పీ సీఈవో లక్ష్మణరావు, కేఎస్ఈజెడ్ ఎస్డీసీ కెవీ రామలక్ష్మి, సీపీవో పీ త్రినాథ్ ఇతర అధికారులతో కలిసి హాజరై, కాకినాడ జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుంచి వినతులు, అర్జీలను స్వీకరించారు. ఈ అర్జీలను ఆయా శాఖల అధికారులకు సూచిస్తూ వాటిపై సత్వరం సమగ్రమైన, సంతృప్తికరమైన పరిష్కారాలు అందించాలని అధికారులను ఆదేశించారు. రెవిన్యూ, పింఛన్ల, బియ్యం కార్డు మంజూరు, ఉద్యోగ ఉపాధి అవకాశాలు, టిడ్కో గృహాలు, ఇళ్ల స్థలాలు, భూమి వివరాలు ఆన్ లైన్లో నమోదు, ఆక్రమణలు తొలిగింపు, డ్రైన్, కాలువల్లో పూడిక తొలగింపు, పారిశుద్ధ్యం, సదరం సర్టిఫికేట్ మంజూరు వంటి అంశాలకు చెందిన మొత్తం 364 అర్జీలు అందాయి. ఈ సందర్భంగా జేసీ రాహుల్ మీనా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పీజీఆర్ఎస్ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో అందిన వినతులుపై శాఖ వారిగా అధికారులు సమగ్ర విచారణ చేపట్టి అర్జీదారుని సమస్యకు తగిన పరిష్కారం చూపాలని ఆయన అధికారులను ఆదేశించారు. తప్పనిసరిగా అర్జీలను నిర్ణీత గడువులోగా పరిష్కరించి వివరాలు ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేయాలని జేసీ రాహుల్ మీనా సూచించారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు కలెక్టరేట్ విభాగాల అధిపతులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యా వైద్యం కులవృత్తి అభివృద్ధికి ప్రాధాన్యత: నరవ అనంతం




కాకినాడ రాయల్ జర్నలిజంజనవరి 27:రాష్ట్ర వ్యాప్తంగా వెనుకబడిన అఖిల గాండ్ల తెలికుల కులస్తులను విద్య, వైద్యం, కులవృత్తి పరంగా వృద్ధిలోకి తీసుకురావడానికి సాయ శక్తుల కృషి చేస్తామని అఖిల గాండ్ల తెలికుల సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు నరవ అనంతం పేర్కొన్నారు. సోమవారం అఖిల గాండ్ల తెలుకుల సంక్షేమ సంఘం కాకినాడ జిల్లా కార్యవర్గ సమావేశం జిల్లా అధ్యక్షులు గొట్టుపల్లి కనకదుర్గ శ్రీనివాస్ అధ్యక్షతన కాకినాడ కెమిస్ట్, డ్రగ్గిస్ట్ అసోసియేషన్ కళ్యాణమండపంలో నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు నరవ అనంతం మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో సంఘాలను బలోపేతం చేయాలని సూచించారు. త్వరలో నెల్లూరులో ఏర్పాటు చేయనున్న మహిళా సంఘంలో ప్రతి జిల్లా నుండి ఆరుగురు ఆరుగురిని ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. అఖిల గాండ్ల తెలుకుల కులస్తులందరూ ఐక్యంగా ఏక త్రాటి పైకి వచ్చి సామాజిక ఆర్థిక రాజకీయ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. త్వరలో మండల స్థాయి సంఘాలను ఏర్పాటు చేయాలని ఆయన జిల్లా కమిటీ సభ్యులకు సూచించారు. కాకినాడ జిల్లా సంఘం ఆధ్వర్యంలో ఇటీవల కాలంలో చేస్తున్న సేవా కార్యక్రమాలను ఆయన కొనియాడారు. అనంతరం జిల్లా కమిటీ సభ్యులు రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు నరవ ఆనంతంను ఘనంగా సన్మానించారు.అలాగే ఇటీవల నూతనముగా ఏర్పడిన రాష్ట్ర కార్యవర్గంలో కాకినాడ జిల్లా నుండి ఎన్నికైన జోన్ 1 ఉపాధ్యక్షులుగా కెల్లా ఉమా మహేశ్వరరావు, రాష్ట్ర ప్రచార కార్యదర్శిగా నరవ భాస్కర వెంకటరమణను, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శిగా పారేపల్లి రామకృష్ణను, రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబరు గండేపల్లి లచ్చారావు , జిల్లా యువజన కమిటీ కన్వీనర్ గా పెబ్బులి ఈశ్వరరావు, 2025 సంవత్సరానికి గాను రెబెల్ స్టార్ కృష్ణంరాజు ప్రతిభ పురస్కార అవార్డు గ్రహీత పేరూరి కల్కి కామేశ్వరరావు తదితరులను వేదికపై జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గౌరవ అధ్యక్షులు సింగవరపు సాయి బాబు, నాయకులు మురపాక వీరభద్ర రావు, జామి సాయిబాబా , కెల్ల వెంకట ప్రసాద్ , అంబటి ప్రేమ కుమార్, అంబటి సుబ్రహ్మణ్యం, అలమండ ప్రసాద్, ముద్దుర్తి శ్రీనివాసరావు, పాలిశెట్టి కృష్ణమూర్తి, సింగవరపు మోహన కృష్ణ , సింగవరపు నాని , కెల్లా వెంకటేశ్వరరావు,కెల్లా కుమార్ రాజా తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టరేట్లో ప్రతి సోమవారం వర్మీ కంపోస్ట్ అమ్మకానికి ఉంచడం జరుగుతుంది




భీమవరంరాయల్ జర్నలిజంజనవరి 27:జిల్లా కలెక్టరేట్లో ప్రతి సోమవారం వర్మీ కంపోస్ట్ అమ్మకానికి ఉంచడం జరుగుతుందని, ఈ అవకాశాన్ని అవసరమైన వారు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు.సోమవారం స్థానిక కలెక్టరేట్ నందు జిల్లా కలెక్టర్ చదవాడ నాగరాణి వర్మీ కంపోస్ట్ అమ్మకం స్టాల్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ ఆర్గానిక్ వర్మీ కంపోస్ట్ వాడడం వలన ఎన్నో లాభాలు ఉన్నాయన్నారు. ఈ కంపోస్టులో ఐదు రకాల సూక్ష్మ పోషకాలు ఎక్కువ మొత్తంలో అవసరమైన రైతులు పంచాయతీలోని వర్మీ కంపోస్ట్ ప్లాంట్స్ నుండి నేరుగా కొనుగోలు చేసి వినియోగించుకోవచ్చు అన్నారు. పంచాయతీల్లోని ఘన వ్యర్థ నిర్వహణ కేంద్రాల ద్వారా వర్మీ కంపోస్ట్ నాణ్యంగా తయారు చేయడం జరుగుతుందని, కిలో ఒక్కంటికి రూ.10/-లు




ఉండడం కారణంగా పంటలు అధిక దిగుబడి వస్తుందన్నారు. వానపాములతో తయారైన ఈ ఎరువును పెరటి మొక్కలకు వినియోగించడం కారణంగా అధిక మొత్తంలో పువ్వులు, ఫల సాయం కూడా అందుకోవచ్చు అన్నారు. ఆర్గానిక్ ఎరువుల ద్వారా పండించిన కూరగాయలు, పండ్లతో ఎంతో ఆరోగ్యం చేకూరుతుందన్నారు. అలాగే చొప్పున స్టాల్ నిర్వాహకులు అమ్మకం జరుపుతున్నట్లు తెలిపారు. ప్రతి సోమవారం రొటేషన్ పద్ధతిలో రెండేసి పంచాయతీలు చొప్పున అమ్మకాలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈరోజు విస్సా కోడేరు, ఉణుదుర్రు పంచాయతీల ఎస్ డబ్ల్యూ సి ప్లాంట్స్ నుండి తయారుచేసిన వర్మి కంపోస్ట్ ను స్టాల్ ద్వారా అమ్మకాలు చేపట్టడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి బి.అరుణ శ్రీ, సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ టెక్నికల్ కోఆర్డినేటర్ ఎన్.ఎడ్వర్డ్, రిసోర్స్ పర్సన్స్ విశ్వనాథం, కె.రామలక్ష్మి, పాండురంగారావు, తదితరులు పాల్గొన్నారు.

# "కుమారారామం"లో జిల్లా నూతన ఎస్పీ ప్రత్యేక పూజలు



సామర్లకోటరాయల్ జర్నలిజం)జనవరి 27: పంచారామ క్షేత్ర మయిన చాళుక్య కుమారారామ భీమేశ్వర స్వామి ఆలయంలో కాకినాడ జిల్లాకు నూతన పోలీస్ సూపరింటెండెంట్ గా నియమితులైన జి. బిందు మాధవ్ ప్రత్యేక పూజలు చేశారు.లసోమవారం ఉదయం ఆయన కుటుంబ సభ్యులతో కలిసి ఆలయం వద్దకు రాగానే ఆలయ కార్యనిర్వహణాధికారి బళ్ల నీలకంఠం ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు ఆయనకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. క్షేత్ర పాలకుడైన కాలభైరవ స్వామిని దర్శించుకుని అనంతరం ఆలయం నందు ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదుపరి ఆలయ నంది మండపం నందు ఆలయ అర్చకులు వేదాశీర్వచనం అందజేసి స్వామివారి చిత్ర పటం, ప్రసాదాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో పెద్దాపురం సబ్ డివిజనల్ పోలీస్ అధికారి శ్రీహరి రాజు, సామర్లకోట సర్కిల్ ఇన్స్పెక్టర్ కృష్ణ భగవాన్, ట్రాఫిక్ సబ్ ఇన్స్పెక్టర్ అడపా గరగా రావు,ఆలయ వేద పండితులు వేమూరి సోమేశ్వర శర్మ, అర్చకులు, ఆలయ సూపరింటెండెంట్ ఈశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

# మత్స్య అధికారులు ఆర్డీవోలతో సమావేశం




అమలాపురంరాయల్ జర్నలిజంజనవరి 27: సముద్ర తీర ప్రాంత ఆక్వా జోన్ మరియు ఆక్వాయేతర జోన్లలో ఎంత మేర విస్తీర్ణంలో బ్యాకిన్ వాటర్ ప్రెస్ వాటర్ ఆక్వాచెరువులు ఉన్నది జియో కోఆర్డినేట్స్ మ్యాపులతో సహా బృందాలు సర్వే ఆధారంగా కచ్చితత్వంతో కూడిన వివరాలను ప్రొఫార్మాలు నింపి సమర్పించాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ నందు , మత్స్య అధికారులు ఆర్డీవో లతో సమావేశం నిర్వహించి కోస్టల్ రీజియన్ జోన్ కోస్తా తీర ప్రాంత మేనేజ్మెంట్ హరిత ట్రిబ్యునల్ భూగర్భ జల శాఖ మరియు కాలుష్య నియంత్రణ మండలి మార్గదర్శకాలు కోస్టల్ ఆక్వా అధారిటీ ప్రకారం ఆక్వా చెరువుల అనుమతులు అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో రెండు సార్లు సర్వే నిర్వహించినప్పటికీ మరల నిర్వహించాలన్న ప్రభుత్వాదేశాలకు అనుగుణంగా మత్స్య , రెవెన్యూ ,వ్యవసాయ జల వనరులు కాలుష్య నియంత్రణ సర్వే సిబ్బందితో గ్రామానికి ఒక బృందం చొప్పున నియమించి జీవో నెంబర్ 16 ప్రకారం వారం రోజు లలో సర్వే పూర్తిచేస్తూ రోజు వారి సర్వే చేసిన చెరువుల వివరాలను సేకరిస్తూ వారం రోజులు అనంతరం వివరాలన్నింటిని క్రోడీకరించి రాష్ట్ర స్థాయి కమిటీకి సమర్పించాలన్నారు. అంతర్వేది ఉత్సవాలకు నియమించిన సిబ్బందికి ఆటంకం వాటిల్లకుండా మిగతా సిబ్బందిని సర్వే బృందాలు నియమించి ఆక్వా జోన్ ఆక్వాయేతర జోన్లలో ఎంత మేర విస్తీర్ణంలో చెరువులు ద్వారా ఆక్వా సాగు సాగుతున్నది ఆక్వా సాగుకు అనుకూలమైన ప్రాంతాలను గుర్తించాలని ఆదేశించారు. క్షేత్ర స్థాయిలో ఆక్వా జోన్ కి సంబంధించి కోస్తా ప్రాంత జోను, కాలుష్య నియంత్రణ మండలి మార్గదర్శకాలకు అనుగుణంగా చెక్ లిస్ట్ ప్రకారం నిశితముగా పరిశీలించి నివేదికలను రూపొందించి సమర్పించాలని ఆదేశించారు. అదేవిధంగా సాగులో ఉన్న చెరువులకు అనుమతులు ఉన్నది లేనిది మార్గదర్శకాలు ఆచరిస్తున్నది లేనిది నివేదికలో పొందుపరిచి సమర్పించాలన్నారు. గ్రామ, మండల, డివిజన్ వారీగా ఆక్వాజోనేషన్ టైపును నిర్ధారించాలన్నారు. భూగర్భ జల శాఖ వారి మార్గ దర్శకాలు ప్రకారం పంట కాలువల నదీ పరివాహక జలాలను మాత్రమే ఆక్వా సాగుకు వినియోగించాల్సి ఉందని లేదా ఉప్పు నీటిని, భూగర్భ జలాలను వినియోగిస్తున్నది పరిశీలన చేసి నివేదిక సమర్పించాలన్నారు. కాలుష్య నియంత్రణ మండలి సూత్రాల ప్రకారం పెద్ద పెద్ద ఆక్వా చెరువులకు చుట్టూ నిబంధనలను పరిశీలించాలన్నారు. కోస్టల్ ఆక్వాజోన్ అథారిటీ మార్గదర్శకాలు అనుగుణంగా జియో కోఆర్డినేట్స్ మ్యాపింగ్ , చెరువుల రన్నింగ్ కండిషన్స్ పరిశీలన చేసి వివరాలు క్షుణ్ణంగా రూపొందించి నివేదికలను సమర్పించాలని ఆదేశించారు. హరిత ట్రిబ్యునల్ నిబంధనలు అతిక్రమించినట్లు ప్రకటించిన చెరువులలో సాగులు పూర్తిగా రద్దు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.నిశాంతి, ఇన్చార్జ్ ఆర్డీఓలు కె.మాధవి, పి శ్రీకర్ దేవరకొండ అఖిల,జిల్లా మత్స్య శాఖ అధికారి ఎన్.శ్రీనివాస రావు, ఏ డి ఎల్ బి ఎస్ వర్ధన్ ,ఎఫ్ డి ఓ గోపాల కృష్ణ, అసిస్టెంట్ ఇన్స్పెక్టర్ ప్రసాద్, మత్స్య అభివృద్ధి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జనరల్ నాలెడ్జ్‌కి ప్రభుత్వ ఉద్యోగ సాధనకు క్విజ్ తోడ్పడుతుంది




ఉంగుటూరు రాయల్ జర్నలిజంజనవరి 27:జనరల్ నాలెడ్జ్ కి ప్రభుత్వ ఉద్యోగ సాధనకు క్విజ్ తోడ్పడుతుందని అవనిగడ్డ ప్రగతి విద్యాసంస్థల అధినేత పూర్ణచంద్రరావు అన్నారు మండలంలోని పెద్ద ఆవుటపల్లి శ్రీ సాయి శ్రీనివాస హైస్కూల్ లో జరిగిన నియోజకవర్గస్థాయి క్విజ్ పోటీల విజేతలకు బహుమతుల ప్రదానం చేయడానికి ముఖ్య అతిథిగా హాజరైన పూర్ణచంద్రరావు మాట్లాడుతూ సాయి శ్రీనివాస హైస్కూల్ ప్రిన్సిపాల్ సాయి బాబా తన తల్లి తండ్రుల జ్ఞాపకాలు నెమరు వేసుకుంటూ విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయడానికి ఉపయుక్తమైన క్విజ్ పోటీలు నిర్వహించడం అభినందనీయం అని అన్నారు. అలాగే ఈ పోటీల్లో పాల్గొన్న విద్యార్థులకు మరింతగా నేర్చుకుందాం అనే భావన కలుగుతుంది అని అన్నారు. ఈ పోటీల్లో నియోజకవర్గ స్థాయిలో గల 21 ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు అని వీరిలో గన్నవరం స్రవంతి హైస్కూలు విద్యార్థులకు మొదటి స్థానం, వీరవల్లి విశ్వభారతి హైస్కూల్ విద్యార్థులకు రెండవ స్థానం, హనుమాన్ జంక్షన్ గీతాంజలి హైస్కూల్ విద్యార్థులకు మూడవ స్థానం దక్కింది అని సాయి బాబా తెలియజేశారు. విజేతలకు గన్నవరం శ్రీ మల్లిఖార్జున విద్యాసంస్థలు అధినేత ఎన్ సి హెచ్ వి రాయుడు, గన్నవరం స్రవంతి హైస్కూలు ప్రిన్సిపాల్ కొమ్మినేని రామక్రిష్ణ, జంక్షన్ గీతాంజలి హైస్కూల్ ప్రిన్సిపాల్ ప్రిన్సిపాల్ విడి ఎస్ ప్రసాద్ లు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM

# డీపీఆర్ఓ అభ్యర్థులకు అలర్ట్.. ధ్రువపత్రాల పరిశీలన తేదీ వచ్చేసింది! ఎప్పుడంటే..

అమరావతి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా డిస్ట్రిక్ట్ పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ (డీపీఆర్ఓ) పోస్టులకు సంబంధించి ఇప్పటికే రాత పరీక్ష పూర్తైన సంగతి తెలిసిందే. ఇందుకు సంబంధించిన మెరిట్ లిస్ట్ విడుదల చేయగా అందులోని అభ్యర్థులకు ధ్రువపత్రాల పరిశీలన జనవరి 30న నిర్వహించనున్నట్లు ఏపీపీఎస్సీ తాజాగా ఓ ప్రటకనలో వెల్లడించింది. జవనరి 30వ తేదీన ఉదయం 10:30 నుంచి ఈ ప్రక్రియ ప్రారంభమవుతుందని వెల్లడించింది. కమిషన్ వెబ్‌సైట్ నుంచి మెమో, చెక్ లిస్టులు, ఎటెస్టేషన్ ఫామ్‌లను డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించింది. కాగా ఈ పోస్టులకు ఎంపికైతే నెలకు రూ.35,120 నుంచి రూ.87,130 వేతనంగా చెల్లిస్తారు. ఇతర వివరాలు అధికారిక వెబ్‌సైట్‌లో చెక్ చేసుకోవచ్చు.

**ఫిబ్రవరి 17 నుంచి ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో బీఫార్మసీ పరీక్షలు**

ఆచార్య నాగార్జున యూనివర్సిటీ పరిధిలోని బీఫార్మసీ కాలేజీల్లో ఫిబ్రవరి 17వ తేదీ నుంచి నిర్వహించే పరీక్షల షెడ్యూల్ తాజాగా విడుదలైంది. నాలుగో ఏడాదిలో ఏడో సెమిస్టర్, మూడో ఏడాదిలో ఐదో సెమిస్టర్, ఆరో సెమిస్టర్ రెగ్యులర్, సప్లిమెంటరీ పరీక్షలను నిర్వహిస్తున్నట్లు సీఈ శివప్రసాదరావు పేర్కొన్నారు. ఈ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు ఫిబ్రవరి 3వ తేదీ లోపు పరీక్షల ఫీజులు చెల్లించాలని సీఈ తెలిపారు. రూ.100 అపరాధ రుసుంతో ఫిబ్రవరి 4వ తేదీలోపు చెల్లించవచ్చని తెలిపారు. మరిన్ని వివరాలను ఏఎన్‌యూ వెబ్‌సైట్‌లో ఉంచామని సీఈ వెల్లడించారు.

**ప్రభుత్వ పాఠశాలల్లో పాలిసెట్‌పై అవగాహన కార్యక్రమాలు**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పాలిటెక్నిక్ కాలేజీల్లో ప్రవేశాలకు నిర్వహించే పాలిసెట్‌పై ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు అనుమతిస్తూ పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ విజయరామరాజు ఆదేశాలు జారీ చేశారు. పాలిసెట్ రాసే విద్యార్థుల సంఖ్య పెంచాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. దీనిలో భాగంగా సాంకేతిక విద్యాశాఖ పాలిసెట్‌పై ప్రచారం నిర్వహిస్తోంది.

# వారెవ్వా.. చూశారా మన కోనసీమ అందాలు.. ముగ్ధులు అవ్వాల్సిందే..

అమరావతి : అంబేద్కర్ కోనసీమ జిల్లా అంటేనే ప్రకృతి అందాలకు కేరాఫ్. అలాంటి అందమైన ప్రాంతానికి మంచు తోడైతే ఇంకెలా ఉంటుందో ఊహిస్తేనే మనసు ఆహ్లాదకరంగా మారిపోతుంది. ఈ క్రమంలోనే.. కోనసీమ జిల్లాను మంచు దుప్పటి కప్పేసింది. నాలుగు రోజుల నుంచి జిల్లా వ్యాప్తంగా మంచు విపరీతంగా కురుస్తోంది. దట్టంగా కమ్మేసిన మంచుతో కోనసీమలోని పలు ప్రాంతాలు కొత్త అందాలను సంతరించుకున్నాయి. మంచుతో కూడిన కోనసీమ అందాలు.. ప్రకృతి ప్రేమికులను కట్టిపడేస్తున్నాయి. పచ్చని నేలపై తివాచీలా పరిచిన పంట పొలాలు, ఆకాశంలో గూడులా అల్లుకున్న కొబ్బరి చెట్ల ఆకులు.. గలగలా పారే గోదావరి నదులు, పిల్లకాలువలతో ప్రకృతి సిద్ధంగా ఉండే కోనసీమ అందాలు స్థానికులతో పాటు పర్యాటకులను అట్రాక్ట్ చేస్తున్నాయి.పచ్చని కొబ్బరి చెట్లపై స్నోఫాల్ చూపరులను ఆకట్టుకుంటున్నాయి. శీతాకాలం మంచుతో కేరళ, ఊటీ, లంబసింగి, కొడైకెనాల్ లాంటి అందమైన పర్యాటక ప్రాంతాలను తలపిస్తున్నాయి. ఈ ప్రకృతి అందాలను ఆస్వాదిస్తూ తెగ ఎంజాయ్ చేస్తున్నారు ప్రకృతి ప్రేమికులు. కోనసీమ ప్రకృతి అందాలతోపాటు మెరిసిపోతున్న మంచు అందాలను ఫోన్‌లో బంధిస్తూ సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తూ సంబరపడిపోతున్నారు. ఇదిలావుంటే.. దట్టంగా మంచు కమ్మేయడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అమలాపురం- రాజమండ్రి రహదారిపై మంచు కమ్మేయడంతో వాహన రాకపోకలకు అంతరాయం ఏర్పడుతోంది. ప్రధానంగా.. కాకినాడ, పి.గన్నవరం, అంబాజీపేట, అల్లవరం, కొత్తపేట మార్గాల్లో వాహనదారులకు ఇక్కట్లు ఎదురవుతున్నాయి. ఏదేమైనా.. కోనసీమ మంచు అందాలు మాత్రం ప్రకృతి ప్రేమికులకు స్పెషల్ అట్రాక్షన్‌గా మారుతున్నాయి.

# చంద్రబాబుతో పోలిస్తే నితీష్..ఏపీ స్పీకర్ షాకింగ్..!



అమరావతి : కేంద్రంలో ఈసారి ఎన్డీయే ప్రభుత్వ ఏర్పాటులో టీడీపీ అధినేత చంద్రబాబుతో పాటు జేడీయూ అధినేత, బీహార్ సీఎం నితీష్ కుమార్ కీలక పాత్ర పోషించారు. వీరిద్దరూ లేకపోతే కేంద్రంలో ఎన్డీయే మైనార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాల్సి వచ్చేది. ఎన్డీయే అధికారంలోకి వచ్చాక కూడా మోడీ వీరిద్దరి విషయంలో పాజిటివ్ గా నిర్ణయాలు తీసుకుంటున్నారు. అందుకే ఏపీ, బీహార్ కు ప్రతీ విషయం లోనూ నిధుల సాయం లభిస్తోంది. అలాగే చంద్రబాబు, నితీష్ కూడా పాత మిత్రులే.అయితే తాజాగా ఓ విషయంలో ఏపీ అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయన్నపాత్రుడు అనూహ్యంగా వీరిద్దరి మధ్య పోలిక తెచ్చారు. ఓ కీలక విషయంలో వీరిద్దరినీ పోల్చిన అయ్యన్న.. ఇందులో చంద్రబాబే గొప్ప అన్నారు. అయితే టీడీపీ ఎమ్మెల్యే అయిన అయన్నపాత్రుడు ఇలా చంద్రబా బును పొగడటంలో తప్పులేదు కానీ నితీష్ కుమార్ తో పోలిక తీసుకురావడమే ఇక్కడ చర్చనీయాంశమైంది. ఇలా అయ్యన్న వీరిద్దరినీ పోల్చిన విషయం ఏంటో తెలుసా అసరా పెన్షన్లు.నిన్న రిపబ్లిక్ డే సందర్బంగా జెండా ఆవిష్కరణ తర్వాత చేసిన ప్రసంగంలో అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు కీలక వ్యాఖ్యలు చేశారు. తాజాగా తాను స్పీకర్ల సదస్సు కోసం బీహార్ వెళ్లానని, అక్కడ కేవలం 400 మాత్రమే పెన్షన్ ఇస్తున్నారని, కానీ చంద్ర బాబు మాత్రం వృద్ధులకు 4 వేలు, దివ్యాంగులకు 6 వేలు పెన్షన్ ఇస్తున్నారని గుర్తుచేశారు.పేదల కోసం చంద్ర బాబు ఉదారంగా అమలు చేస్తున్న ఈ పథకాలపై అందరూ ఆలోచి ంచి ప్రభుత్వానికి చేయూత ఇవ్వాలని అయ్యన్న కోరారు. తద్వా రా చంద్రబాబుపై తన అభిమానాన్ని చాటుకున్నారు. కానీ పరోక్షంగా నితీష్ తో పోలిస్తే చంద్రబాబు ఉదారంగా ఉన్నారని గుర్తుచేశారు.

# నీలి సముద్ర గర్భంలో మువ్వన్నెల జెండా రెపరెపలు..!

విశాఖపట్నం: విశాఖలో స్కూబా డైవర్లు దేశభక్తిని వినూత్నంగా చాటుకున్నారు. 76 ఏళ్ల గణతంత్ర దినోత్సవం సందర్భంగా మువ్వన్నెల జెండాను సముద్ర గర్భంలో ఆవిష్కరించారు. జాతీయ జెండా నీటిలో రెపరెపలాడింది. నేవీ మాజీ సైబ్ మెరైనర్, స్కూబా ఇన్‌స్ట్రక్టర్ బలరాం నాయుడు నేతృత్వంలో నలుగురు సభ్యుల బృందం ఈ ఘనతను సాధించారు. ఋషికొండ బీచ్ వద్ద సముద్రంలో డైవ్ చేసి దేశభక్తిని చాటారు. ధైర్యం అంకితభావంతో అద్భుతమైన ప్రదర్శన చేశారు.సగర్వంగ జాతీయ జెండాను 45 నిమిషాల పాటు నీటిలో రెపరెపలాడించి దేశభక్తిని చాటారు. గణతంత్ర దినోత్సవ వేళ దేశభక్తితో పాటు పర్యావరణ పరిరక్షణ, ప్లాస్టిక్ వ్యర్థాల నుంచి సముద్రాన్ని, జీవరాసులను కాపాడాలంటూ పిలుపునిచ్చారు. అంతేకాకుండా అడ్వెంచర్ టూరిజనుని ప్రోత్సహిస్తూ ప్రదర్శన చేశారు. ఈ ప్రదర్శనలో బలరాం నాయుడు తో పాటు.. ఆనంద్, సతీష్, నరేష్, రాజు పాల్గొన్నారు. ఇటీవల స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా 78 అడుగుల లోతు సముద్ర గర్భంలో మువ్వనల జెండాతో దాదాపుగా అరగంట పాటు ప్రదర్శన చేశారు.



# సమీపిస్తున్న పబ్లిక్ పరీక్షలు.. కారంపూడిలో టెన్త్ విద్యార్థి సూసైడ్..!



కారంపూడి: పల్నాడు జిల్లా, కారంపూడి మండలంలోని లక్ష్మీపురానికి చెందిన టెన్త్ విద్యార్థి బలన్మరణానికి పాల్పడ్డాడు. చదువుల ఒత్తిడి భరించలేక విద్యార్థి సూసైడ్ చేసుకున్నాడు.. హనుమంతరావు, లక్ష్మీ దంపతులకు ఇద్దరు సంతానం. పెద్ద కుమార్తెకు వివాహం చేయగా.. కుమారుడు అమర్ (15)ను కారంపూడిలోని ఓ ప్రైవేట్ పాఠశాలలోని హాస్టల్‌లో ఉంచి 10వ తరగతి చదివిస్తున్నారు. ఈ క్రమంలో సంక్రాంతి సెలవులకు ఇంటికి వచ్చిన కుమారుడు అమర్ పాఠశాలకు వెళ్లకుండా ఇంట్లోనే ఉండటంతో.. తండ్రి హనుమంతరావు సోమవారం పాఠశాలకు వెళ్లమని చెప్పాడు. అయితే అమర్ ఆదివారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యానుకు ఉరేసుకుని మృతి చెందాడు. సాయంత్రం పొలం నుంచి ఇంటికి వచ్చిన తల్లిదండ్రులు ఇంట్లో ఉరి కొయ్యకు విగతజీవిగా వేలాడుతున్న కుమారుడిని చూసి కన్నీరుమున్నీరుగా విలపించారు. సమాచారం అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. అమర్ పాఠశాలలో తన తోటి స్నేహితులతో తనకు చదువుకోవడం ఇష్టం లేదని చెప్పాడని, ఈ కారణంగానే మరణించి ఉంటాడని పోలీసులు ప్రాథమిక నిర్ధారణకు వచ్చారు.

**రిపబ్లిక్ డే.. ప్రత్యేక ఆకర్షణగా 18 శకటాలు**

భారత గణతంత్ర దినోత్సవం సందర్భంగా విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో రిపబ్లిక్ డే వేడుకలు అట్టహాసంగా జరిగాయి. వివిధ శాఖల ఆధ్వర్యంలో రూపుదిద్దుకున్న 18 శకటాలు ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఇందులో నైపుణ్యం.. మానవ వనరుల అభివృద్ధి శకటాలు ప్రథమ బహుమతి సాధించాయి. నాణ్యమైన ఉత్పత్తులు, బ్రాండింగ్ శకటం ద్వితీయ బహుమతి, గ్లోబల్-బెస్ట్ లాజిస్టిక్స్ శకటం తృతీయ బహుమతి దక్కించుకుంది.

# చంద్రబాబుకు పవన్ బిగ్ రిలీఫ్,కానీ - అక్కడే ట్విస్ట్..!



అమరావతి : కొంటున్న పరిణామాలతో కూటమి నేతలు అప్రమత్తం అయ్యారు. డిప్యూటీ సీఎం పదవి పైన రచ్చ జరిగింది. ఆ తరువాత టీడీపీ - జనసేన పార్టీలు ఆ అంశం పైన ఎవరూ స్పందించవద్దని కోరారు. తాజాగా కూటమిలో భాగస్వామ్య పక్షంగా పార్టీ పైన ఉన్న బాధ్యతలను వివరిస్తూ కేడర్ కు పవన్ ట్వీట్ చేస్తూ సుదీర్ఘ లేఖ విడుదల చేసారు. ఈ లేఖతో ప్రస్తుత పరిస్థితుల్లో టీడీపీ నాయకత్వానికి బిగ్ రిలీఫ్ గా చర్చ జరుగుతోంది.

పవన్ లేఖతో : డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తాజాగా పార్టీ కేడర్ కు లేఖ రాసారు. అందులో పార్టీ లక్ష్యాలను వివరి స్తూనే.. తాజా పరిణామాల వేళ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పార్టీ అధికారిక ఎక్స్ ఖాతా లో దాన్ని పోస్ట్ చేశారు. 2024 ఎన్నికల్లో ఫలితాల నుంచి తాజా పరిణామాల వరకు ప్రస్తావన చేసారు. వైసీపీ పాలనలో అభివృద్ధికి తావులేకుండా రాష్ట్రాన్ని తిరోగమనం పాల్జేసి అప్పుల ఏపీగా మార్చటం పట్ల ప్రజలు విసుగెత్తిన ఫలితమే ఈ విజయమని వివరించారు. ప్రజలు సుస్థిరమైన ప్రభుత్వం, స్థిరమైన నాయకత్వాన్ని ఎన్నుకున్నారని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.

పదవుల కోసం కాదు : ఏడు నెలల కాలంలో తమ సక్సెస్ గురించి పవన్ వివరించారు. ఒక్కొక్కటిగా అమలుచేస్తూ సంక్షేమాన్ని, అభివృద్ధిని సమపాళ్లలో ముందుకు తీసుకెళ్తున్నట్లు చెప్పారు. వీటన్నింటికీ కారణం 5 కోట్ల ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుని, యువతకు 25 ఏళ్ల భవిష్యత్ అందించాలనే సంకల్పమేనని స్పష్టంచేశారు. తాను ఏ రోజూ పదవుల కోసం రాజకీయం చేయలేదని పవన్ స్పష్టం చేసారు. భవిష్యత్?లోనూ చేయనని స్పష్టంచేశారు. కష్టాల్లో ఉన్నవారి కన్నీరు తుడవడం, వారికి అండగా నిలబడడం, పుట్టిన నేలను అభివృద్ధి చేయాలనుకోవడం మాత్రమే తనకు తెలుసని పేర్కొన్నారు. ఈ విషయాన్ని ప్రతి ఒక్కరూ గ్రహించి కూటమి ఔన్నత్యాన్ని అర్థం చేసుకుని ముందుకు సాగాలని విజ్ఞప్తి చేసారు.

టీడీపీకి రిలీఫ్ :ఇక.. మార్చి 14న జరగనున్న జనసేన ఆవిర్భావ దినోత్సవం రోజున పార్టీ భవిష్యత్ లక్ష్యాల గురించి సమగ్రంగా చర్చించుకుందామని పవన్ కల్యాణ్ లేఖలో స్పష్టం చేసారు. పవన్ లేఖ తో టీడీపీకి బిగ్ రిలీఫ్ గా కనిపిస్తోంది. పదవుల పైన పవన్ చేసిన వ్యాఖ్యల పైనే ఇప్పుడు ప్రధానం గా చర్చ సాగుతోంది. జనసేన కేడర్ పవన్ ను కీలక పదవిలో చూడాలని భావిస్తున్నారు. కానీ, పవన్ మాత్రం తాను పదవుల కోసం రాజకీయం చేయనని ఈ లేఖ ద్వారా తేల్చి చెప్పారు. దీంతో, టీడీపీ నాయకత్వం రానున్న రోజుల్లో ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటుందనేది ఇప్పుడు ఆసక్తి కరంగా మారుతోంది. అదే సమయంలో ప్లీనరీ వేదికగా పవన్ కొత్త కార్యాచరణ పైన ఉత్కంఠ నెలకొంది.

# సాయిరెడ్డి అందుకే దూరమయ్యారు - బాంబు పేల్చిన వైసీపీ ముఖ్య నేత..!



అమరావతి :వైసీపీ ముఖ్య నేత సాయిరెడ్డి రాజకీయాల నుంచి తప్పుకోవటం సంచలనంగా మారింది. వైసీపీలో నెంబర్ టూ గా వ్యవహరించిన సాయిరెడ్డి ఆసక్మిక నిర్ణయం వెనుక కారణం ఏంటనేది రాజకీయం గా ఆసక్తిని పెంచుతోంది. ఇందులో ఢిల్లీ రాజకీయం ఉందనే చర్చ సాగుతోంది. కానీ, సాయిరెడ్డి తాను ఏ పార్టీలో చేరటం లేదని స్పష్టం చేసారు. సాయిరెడ్డి నిర్ణయం పైన కూటమి నేతలు సైతం స్పందిస్తున్నారు. కాగా, తాజాగా వైసీపీ ముఖ్య నేత కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి ఈ అంశం పైన ఆసక్తి కర విశ్లేషణ చేసారు. కీలక అంశాలను ప్రస్తావించా రు.రాజకీయాలకు దూరంగా ఉండాలనే నిర్ణయం సాయిరెడ్డి నిర్ణయం వైసీపీలో కలకలం రేపుతోంది. జగన్ వద్దని చెప్పినా.. తాను తప్పని పరిస్థితుల్లో ఈ నిర్ణయం తీసుకున్నట్లు సాయిరెడ్డి రాజీనామా సమయంలో వెల్లడించారు. ఆ తరువాత వైసీపీ సైతం సాయిరెడ్డి నిర్ణయం పైన స్పందించింది. అయితే, వైసీపీలో ఉన్న పరిస్థితుల కారణంగానే సాయిరెడ్డి కొనసాగలేక పోయారంటూ కూటమి ముఖ్య నేతలు జగన్ ను టార్గెట్ చేస్తున్నారు. తాజాగా మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి ఈ విషయం పైన స్పందించారు. వైసీపీలో జగన్‌కు విజయసాయి అత్యంత నమ్మకమైన వ్యక్తి గా పేర్కొన్నారు. ఢిల్లీలో జగన్ వ్యవహారాలను సాయిరెడ్డి పర్యవేక్షించే వారని వివరించారు.వైసీపీ అధికారంలోకి వచ్చిన తరువాత విజయ సాయిరెడ్డికి కీలక మైన ఉత్తరాంధ్ర బాధ్యతలు ఇచ్చారని గుర్తు చేసారు. ఆ బాధ్యతల నిర్వహణ సమయంలో కొన్ని తప్పులు జరిగి ఉంటాయని కేతిరెడ్డి అభిప్రాయ పడటం ఇప్పుడు పార్టీలో కొత్త చర్చకు కారణమైంది. అదే విధంగా సాయిరెడ్డి నిర్ణయం వెనుక కాకినాడ సెజ్ వివాదం ఉందని కేతిరెడ్డి చెప్పటం సంచలనంగా మారింది. కొంత కాలంగా కేంద్రంలోని ముఖ్యులు పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులతో పాటుగా.. పలు పార్టీల నేతలను ఈడీ.. సీబీఐ తో టార్గెట్ చేస్తున్నారని చెప్పుకొచ్చారు. ఈ అంశంలో సాయిరెడ్డి అతీతుడు గా చూడలేమని కేతిరెడ్డి వ్యాఖ్యానించారు. సాయి ఒడ్డి ఖండించినా.. ఇదే అసలు విషయంగా తాను భావిస్తున్నానని పేర్కొన్నారు.ఈ అంశం మినహా సాయిరెడ్డి ఆకస్మిక నిర్ణయం వెనుక కారణాలు లేవని కేతిరెడ్డి అభిప్రాయ పడ్డారు. కాగా, సాయిరెడ్డి మాత్రం తాను రాజకీయాల నుంచి తప్పుకుంటే కేసుల్లో బలహీనుడిని అవుతానని.. కేసుల అంశంగా తాను తప్పుకోవటం లేదని చెప్పుకొచ్చారు. జగన్ కేసుల్లో సాయిరెడ్డి అప్రూవర్ గా మారుతారనే వ్యాఖ్యలను ఖండించారు. తాను వెన్నుపోటు పొడిచే వ్యక్తిని కాదని తేల్చి చెప్పారు. తనకు సెరికల్చర్ పైన ఆసక్తి ఉందని.. ఇక, వ్యవసాయం చేసుకుంటానని సాయిరెడ్డి వెల్లడించారు. అయితే, సాయిరెడ్డి వ్యవహారంలో బీజేపీ పాత్ర పైన రాజకీయంగా ఆసక్తి కర చర్చ సాగుతోంది. కొద్ది రోజుల్లో ఏపీలో రాజకీయంగా కీలక పరిణామాలు చోటు చేసుకుందనే అవకాశం ఉందనే అంచనాలు వ్యక్తం అవుతున్నాయి.

# Overcoming Automatic Negative Thoughts


Meditation and deep breathing can help reduce stress, anxiety and self-doubtToday at least one out of ten is being the victim of catastrophising (expecting the worst outcome), overgeneralising (believing that a single failure defines overall ability) and filtering (focusing solely on negatives while ignoring positives). Recent studies have proven that over 70,000 thoughts that come into an individual's mind every day consist of negative ones wherein some of them are the fuel for depression, anxiety and low self-esteem. Automatic Negative Thoughts often abbreviated as ANTs are like unwelcome guests in an individual's mind. They are a psychological phenomenon that can significantly impact mental wellbeing and performance in various aspects of life. These thoughts are spontaneous and fleeting, that arise without conscious effort.Triggered by specific situations, they even involve pessimistic thoughts that arise in response to everyday situations, often leading to increased stress, anxiety and self-doubt. It is very important for an individual to understand and address them for fostering a positive mindset and improving emotional resilience. ANTs are characterised by their automatic nature, as they occur spontaneously without conscious effort. These thoughts are often distorted and irrational, stemming from deep-seated fears or past experiences.For instance, a student who performs poorly on one test might think, "I'm a complete failure," despite having performed well in other areas or in professional settings, after a presentation that received constructive criticism, an individual might think, "Everyone hated it," even though the feedback was largely positive and aimed at improvement. Similarly, in social situations, a person who notices someone yawning might assume, "I'm boring," disregarding the possibility that the person might simply be tired. These examples highlight how ANTs can distort perceptions and negatively affect confidence and behaviour. The impact of ANTs can be profound. They contribute to a range of mental health issues, including anxiety, depression, and low self-esteem. By distorting reality and reinforcing negative beliefs, ANTs can hinder decision-making, problem-solving, and interpersonal relationships. In academic and professional settings, these thoughts can undermine confidence, reduce motivation, and impair performance. Fortunately, there are effective strategies to combat ANTs and develop a more positive thought pattern. One of the most widely used approaches is cognitive-behavioural therapy (CBT), which focuses on identifying, challenging, and replacing negative thoughts with constructive ones.For instance, when faced with a thought like, "I'll never succeed," individuals can challenge its validity by reflecting on past successes and recognising their capabilities. Mindfulness practices, such as meditation and deep breathing, can also help in managing ANTs. These techniques encourage individuals to observe their thoughts without judgment and creating space to



respond thoughtfully rather than react impulsively. Another useful tool is journaling, which involves writing down thoughts and analysing accuracy can help uncover patterns and triggers. Also, the act of writing helps to crystallise it and get it out of head. Building a strong support system is equally impor tant.Sharing feelings and concerns with trusted friends, family members, or therapists can provide valuable perspectives and emotional relief. Positive affirmations and self-compassion can further counteract the negative effects of ANTs by fostering a sense of worth and capability. Remember, by recognizing its presence and implementing strategies such as CBT, mindfulness, and support-seeking, individuals can break free from the cycle of negativity and cultivate a healthier and more optimistic outlook. Addressing ANTs not only enhances mental wellbeing but also empowers individuals to navigate life's challenges with confidence and resilience.

# Japan's struggle for relevance amid China's rise

As China rises as a dominant force in a multipolar world, Japan must navigate the challenge of balancing its historical baggage with maintaining its relevanceIn December 2024, Japan's Ministry of Defence, through its influential think tank, issued a report that presents an unflinching look at China's meteoric rise and its implications for the global balance of power. Titled The Rising Global South and China, the report offers a sobering analysis of how China's strategic outreach to the Global South—its diplomacy, economic investments, and military presence—poses not only a challenge to the existing international order but also to Japan's place in the world. While the report forms a key element in Japan's evolving worldview regarding its neighbour, it is but one piece of a much larger, more complex puzzle.The evolving dynamics between China and Japan demand a deeper exploration, not just of economic rivalry, but of historical tensions, ideological shifts, and global transformations that are redefining power structures across Asia and beyond. Why, one might ask, is it crucial to understand Japan's view on China in 2025? The answer lies in the seismic shifts currently reshaping the international order, where China is positioning itself as the hegemon of a new, multipolar world, and Japan must navigate an increasingly treacherous geopolitical terrain. This is not simply about Beijing's growing economic influence through initiatives like the Belt and Road Initiative (BRI) or its dominance in trade and investment in Africa, Latin America, and Southeast Asia.The contest runs deeper, revealing an ideological, military and moral confrontation where Japan's historical burdens, particularly its unresolved wartime past, complicate its ability to assert leadership in the face of China's rapid expansion. "Based on field research in Cambodia, Myanmar, Sri Lanka, Angola, and elsewhere, the report points out that the expansion of Chinese aid under the principle of non-interference in internal affairs may reduce the effectiveness of Western



'democratisation pressure' that uses aid as leverage."Consider, for a moment, China's overwhelming presence in the Global South. While Western powers remain preoccupied with their domestic crises, Beijing has formed vast strategic partnerships, economic dependencies, and infrastructural investments across continents.From Africa's mineral-rich lands to West Asia's energy corridors, China has inserted itself as both a benefactor and an enforcer, using its vast financial resources to extend its influence.It has become the world's largest creditor, with loans amounting to over $1.3 trillion since 2000, a sum that far outstrips Japan's modest foreign assistance initiatives. In the face of this, Japan's model of development aid—praised for its transparency and sustainability—has paled in comparison. Japan's approach, while effective in certain regions, lacks the scale and sheer audacity of China's outreach. Moreover, Japan's preoccupation with economic stability and its often subdued geopolitical ambition has left it on the back foot as China has aggressively pursued its vision for a new international order.It is not just economics at play here. There is a deepening ideological divide. The language China uses to frame its influence in the Global South is couched in the rhetoric of anti-imperialism, South-South cooperation, and solidarity with the developing world.This resonates profoundly with nations that have long been subject to the whims of Western powers. Beijing, adept at using its soft power, positions itself as the champion of the Global South, contrasting its rise with the history of exploitation by colonial and imperial forces. By leveraging its economic might, China is building a coalition of nations willing to challenge the existing global system, one dominated by the US and its allies.This ideological appeal has found a strong foothold in parts of Africa and Asia, where many developing nations view China's rise as an opportunity to break free from the shackles of Western dominance. For Japan, the legacy of its imperial past complicates its post-war identity, which is grounded in pacifism, democratic values, and economic growth. While China's rise is perceived as a return to national glory, Japan remains burdened by its wartime actions, which continue to fuel tensions, particularly with Beijing. This unresolved history hampers Japan's diplomacy, overshadowing its economic and diplomatic efforts, as issues of reparations, historical memory, and political reconciliation persist.And yet, Japan cannot simply be reduced to a passive recipient of China's strategic moves.The reality is that Japan, with its robust economy and advanced technological sector, still holds significant sway in certain parts of the Global South, particularly in Southeast Asia.Japan has long been a key player in the economic development of this region, offering not just financial assistance but a model of governance and sustainable growth.But the rise of China has shifted the balance, and Japan is now forced to reckon with the reality that its traditional model—built on the principles of mutual benefit and technical expertise—may not suffice in the face of China's far-reaching ambitions.There are many reasons why China is winning over many countries that were once bullied by the West in different ways. China's approach is a wake-up call for those countries still under colonial hangovers. Furthermore, as the report made an interesting observation, Japan's relationship with the United States, while essential for regional stability, is becoming increasingly complicated.The strategic interests of Japan and the US are not always aligned, especially when it comes to China. While the US focuses on containing China's rise, Japan is caught in a precarious position, balancing its need for security and economic cooperation with China against the demands of its American ally. Japan's position in this dynamic is fraught with tension—caught between the pressure to align with the US and the reality of an increasingly powerful China on its doorstep.The question that now looms over Japan's future is not just one of economic survival but of moral and ideological relevance. As the Global South looks increasingly to China for leadership, Japan must reimagine its role in this shifting world order. Japan's model of development, founded on transparency, democracy, and sustainability, is being overshadowed by China's strategic depth and bold vision.Japan must not only bolster its own economic and diplomatic presence but must also confront the difficult task of reconciling its historical baggage with its aspirations for a secure and prosperous future. To do this, it may be unwise for Japan to stand as a mouthpiece or paper tiger for NATO, learning from the havoc this double-speak military alliance creates. With Trump's return, the competition for the soul of the international system intensifies—a system where shared values and principles, rather than hegemonic power, increasingly define the rules of engagement.In these circumstances, Japan's ability to adapt, offer a compelling vision for the future of the Global South, and balance its security needs with its diplomatic and economic outreach will determine whether it remains a relevant player or becomes a relic of a past world order, or merely a puppet of a warmongering alliance intent on destabilising the Asia-Pacific.The coming years will reveal whether Japan can rise to this challenge, or whether China's inexorable march towards global dominance will leave it in the dust.

# ISRO's PSLV-C60 Mission and POEM-4: A game-changer for India's space exploration

This mission positions India among a select group of nations capable of space docking and sets the stage for revolutionising space experimentationIndia's space exploration has reached a significant milestone with the recent launch of the PSLV-C60 mission by the Indian Space Research Organisation (ISRO). This mission featured the Space Docking Experiment (SpaDeX) alongside the PSLV-Orbital Experiment Module (POEM-4), propelling India into an elite group of nations capable of space docking. Additionally, ISRO's collaboration with startups, researchers, and academic institutions showcases its commitment to fostering deep-tech advancements while reducing the high costs of space experimentation.

**Enhanced Resources**

Traditionally, the upper stage of a launch vehicle becomes dormant after payload deployment. However, ISRO has creatively repurposed the PSLV's fourth stage into POEM, an orbital platform equipped with telemetry, command support, and a power supply. This transformation enables technical and scientific research in space while optimising resource use and lowering financial barriers for researchers, academic institutions, and businesses.POEM-4 reflects ISRO's ability to turn constraints into opportunities, providing an affordable avenue for space experimentation. This democratisation of space access marks a turning point for India's space sector, opening the doors to innovations previously hindered by high costs and limited resources.

**Empowering Startups**

ISRO's POEM-4 has significantly benefited startups and academic institutions by enabling cost-effective in-orbit technology testing. Mumbai-based Manastu Space Technologies, for instance, is developing the Vyom 2U Green Propulsion System, which replaces toxic satellite fuels with an environmentally friendly hydrogen peroxide-based alternative. This innovation addresses two key challenges in space exploration—safety and sustainability—and incorporates advanced features like a high-temperature catalyst, optimised thruster design, and proprietary green propellant MS-289. With ISRO's support, Manastu is preparing for an upcoming PSLV mission to validate its technology, potentially positioning India as a global leader in sustainable satellite operations.GalaxEye, another innovative startup, has developed affordable synthetic aperture radar (SAR) modules. Unlike optical imaging, SAR technology penetrates clouds, providing precise and uninterrupted satellite imagery crucial for disaster management, environmental monitoring, and more. Validating its SAR modules in space through POEM-4 positions GalaxEye to deliver cost-effective global imaging solutions. Additionally, TakeMe2Space, a startup working on space-based data centers and processing power modules, utilised POEM-4 for initial technology validation. This achievement, despite the startup's limited funding, highlights ISRO's commitment to nurturing deep-tech innovators and breaking down entry barriers for emerging players.



**Driving Economic Growth and Innovation**

ISRO's approach with POEM-4 aligns with its broader vision of fostering public-private collaboration to stimulate economic growth. By offering advan ced testing infrastructure at reduced costs, ISRO accelerates the commercialisation of innovative solutions. Manastu Space's collaboration with the Defence Research and Development Organisation (DRDO) exemplifies the power of such synergies. With funding from DRDO's Technology Develop ment Fund, Manastu developed the iBooster system through years of intensive research. Its successful delivery underscores the potential of partnerships between government institutions and startups to advance national defense and space capabilities.

**Push for innovations**


The PSLV-C60 mission and the POEM-4 initiative position ISRO as a leader in frugal yet impactful innovation. By repurposing resources and promoting collaboration, ISRO demonstrates that groundbreaking advancements do not require massive budgets but thrive on ingenuity and inclusivity.Dr. Pawan Goenka, Chairman of IN-SPACe, aptly summarized the initiative's significance: "POEM is a practical solution deployed by ISRO that allows Indian startups, academic institutions, and research organizations to test their space technologies without the need to launch entire satellites. By making this platform accessible, we are reducing entry barriers and enabling a wider range of entities to contribute to the space sector."

**Toward a Multi-Trillion-Dollar Space Economy**

India's ambitions of becoming a multi-trillion-dollar economy find a strong ally in ISRO's innovations. The space sector, driven by public-private partnerships, support for deep-tech startups, and inclusive access to space, is poised to play a key role in this vision. Initiatives like POEM-4 lay the groundwork for a thriving space ecosystem that fosters innovation, economic growth, and global leadership.

# Mobile phones in jails: A growing security nightmare


The continued use of mobile phones by criminals incarcerated in jails remains a critical issue that the government has yet to address effectivelyOne pressing issue that the government has yet to effectively address is the continued use of mobile phones by criminals incarcerated in jails-an issue that persists even in high-security prisons. The seizure of mobile phones from inmates has become an all-too-common occurrence, posing a significant challenge to law enforcement agencies attempting to dismantle the nexus of organised crime operating from behind bars.A primary reason for the rampant use of mobile phones inside jails lies in the unholy alliance between gang leaders within the prisons and certain jail authorities.This collaboration, coupled with the ineffective use of modern technology to prevent unauthorised mobile phone usage, has allowed the problem to spiral out of control. The issue has reached such alarming proportions due to the lack of strategic deployment of advanced solutions that are readily available today.The consequences of mobile phone usage within jails extend far beyond facilitating criminal activities. It poses a direct threat to national security, compromises the safety of prison staff, and jeopardises public safety.While maintaining a robust telecommunication network within prisons is critical in today's mobile-driven world, the problem arises when authorities fail to leverage the latest technologies to either restrict or control mobile phone usage in designated areas.One technology that has been available for years is the mobile jammer, which disrupts mobile networks within a limited radius. However, this solution has proven ineffective, as it does not guarantee 100 per cent disruption of mobile services and, in some cases, hampers the network's functionality outside the prison-affecting areas like residential neighbourhoods. Despite its widespread use in jails across India, the jammer's limitations have become apparent.In 2017, the "Tower-Harmonious Call Blocking System" (T-HCBS) was introduced, but it has yielded minimal results.Even after the installation of T-HCBS towers, the use of mobile phones in prisons continued unabated. Telecom companies have failed to provide a mechanism for real-time monitoring of the system's effectiveness, leaving authorities without the tools needed to measure its success or identify shortcomings.A recent investigation by the Delhi police in connection with a shootout at a Tilak Nagar car showroom uncovered a shocking revelation. The two main suspects, who are currently incarcerated in Tihar Jail, were using 5G-enabled phones to bypass mobile jammers. Although Tihar Jail, which houses around



20,000 inmates, is equipped with over 15 mobile jammers, these devices are outdated, designed for 4G networks, while the current technology in use is 5G. This discrepancy highlights the urgent need for the installation of updated jammers and infrastructure in Delhi's jails-a process that could take several months.The scale of the problem is underscored by the discovery of over 500 phones and internet dongles during surprise raids conducted across three Delhi prisons in the past two years. Despite the Delhi government and the Ministry of Home Affairs acknowledging the issue and establishing a high-powered committee two years ago to address the problem, progress has been hindered by red tape and slow-moving bureaucracy. The primary obstacle remains the reluctance of government officials to prioritise and implement the appropriate technologies needed to tackle the crisis.In addition to aiding organised crime syndicates, the presence of mobile phones in jails has had unforeseen consequences for residents living near prison complexes. This interference with the mobile network has caused a decline in property values in the vicinity of the jail, a stark contrast to the property booms seen in other parts of Delhi.The lack of a reliable mobile network has created serious problems for residents, particularly in emergencies, and has significant economic consequences as businesses and daily services reliant on mobile communication are disrupted.This problem is not unique to Tihar Jail or Delhi; similar issues have been reported from prisons in other metro cities. While mobile communication technologies continue to advance rapidly, there are modern solutions that can effectively address the issue of blocking mobile networks within high-security prisons. These advanced systems do not merely block mobile calls but also enable real-time detection and location tracking of illicit mobile phone usage within the facility.For example, digitally managed systems are available that can maintain desired signal levels within a jail, granting authorities full control over the mobile network.These systems allow jail management to track, locate, and identify radio signals, pinpointing the source of illegal mobile phone use. By using such technologies, jail authorities can quickly identify and neutralise unauthorised mobile devices in the prison, making it a powerful deterrent against criminal activity.The real question, however, is how long will it take for Indian jails to receive the necessary technological upgrades to combat the proliferation of contraband mobile phones? This problem is widespread across the country, from Tihar Jail in Delhi to Yerawada Jail in Pune, Kot Bhalwal Jail in Jammu, and Naini Jail in Allahabad–homes to some of the nation's most dangerous criminals, gangsters, terrorists, and mafias.It is clear that timely intervention from government authorities to equip prisons with advanced technology to block unauthorised mobile networks, detect illegal phone use, and track mobile phone locations is urgently needed to restore control and curb the spread of criminal activities within our jails.

రాయల్ జర్నలిజం
ROYAL JOURNALISM







# 'హ్యారీ బ్రూక్ ఓవర్ యాక్టింగ్ వద్దు!'.. రవిచంద్రన్ అశ్విన్ కౌంటర్



తొలి రెండు టీ20ల్లోనూ ఇంగ్లాండ్ జట్టు బ్యాటర్లు.. భారత మిస్టరీ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తిని డీకోడ్ చేయలేక ఇబ్బంది పడ్డారు. ముఖ్యంగా విధ్వంసక ప్లేయర్ హ్యారీ బ్రూక్.. వరుణ్ చక్రవర్తి బౌలింగ్ లో వరుసగా వికెట్ పారేసుకున్న సంగతి తెలిసిందే. అయితే ఈ విషయాన్ని ఒప్పుకోకుండా.. స్మాగ్ (పొగ మంచు) వల్ల బంతి సరిగ్గా కనిపించక తాను ఔట్ అయ్యానని కామెంట్స్ చేసి విమర్శలకు గురయ్యాడు. ఈ క్రమంలోనే తాజాగా మాజీ క్రికెటర్ రవిచంద్రన్ అశ్విన్ కూడా హ్యారీ బ్రూక్ పై కీలక కామెంట్స్ చేశాడు. అతడిపై సెటైర్లు వేశాడు."చెన్నైలో స్మాగ్ లేదు. హ్యారీ బ్రూక్.. వరుణ్ చక్రవర్తి బౌలింగ్ లో ఔట్ అయ్యాడు. కానీ కోల్ కతాలో స్మాగ్ వల్ల ఔట్ అయ్యానని అన్నాడు. మరి రెండో మ్యాచ్ లో అంతా బాగానే కనపడుతున్నప్పటికీ ఔట్ అయ్యావ్ కదా. వరుణ్ లెగ్ స్పిన్ బౌలింగ్ చేయలేదు. కేవలం గూగ్లీస్ పైనే దృష్టి పెట్టి బంతులు సంధించాడు. కోల్ కతాలో బ్రూక్ బౌల్డ్ అయ్యాడు.అందుకే తర్వాతి మ్యాచ్ లో లెగ్ స్టంప్ ఆడేందుకు ప్రయత్నించాడు. చెన్నై మ్యాచ్ లో ఫ్రంట్ ఫూట్ తో ఆడేందుకు ప్రయత్నించి గూగ్లీని అర్థం చేసుకోలేక విఫలమయ్యాడు. వికెట్ పారేసుకున్నాడు. సాధారణంగా ఓ బ్యాటర్.. వరుణ్ వేసే గూగ్లీని బాగా అర్థం చేసుకోగలరు. అక్కడ వెలుతురు అనేది సమస్యే కాదు. మీరు గూగ్లీని అర్థం చేసుకోలేకపోతే ఆడలేరంతే." అని చెప్పుకొచ్చాడు.తొలి టీ20లో హ్యారీ బ్రూక్.. 17 బంతుల్లో 14 పరుగులు చేసి వరుణ్ చక్రవర్తి బౌలింగ్ లో ఔటయ్యాడు. అనంతరం రెండో మ్యాచ్ కు ముందు స్మాగ్ వల్లే ఔట్ అయ్యానని కామెంట్స్ చేశాడు. ఇక రెండో మ్యాచ్ లోనూ పవర్ ప్లే ముగిసిన తర్వాత బౌలింగ్ కు వచ్చిన వరుణ్ బౌలింగ్ లోనే.. మళ్లీ తన వికెట్ సమర్పించుకున్నాడు హ్యారీ బ్రూక్. ఆ ఓవర్ మూడో బంతికే బ్రూక్ క్లీన్ బౌల్డయ్యాడు. దీంతో భారత క్రికెట్ అభిమానులు హ్యారీ బ్రూక్ ను తెగ ట్రోల్ చేస్తున్నారు.

# డబుల్స్ టైటిల్ ఈ జోడీదే




ఆస్ట్రేలియన్ ఓపెన్ మహిళల డబుల్స్ టైటిల్‌ను టేలర్ టౌన్సెండ్ (అమెరికా), కేతరినా సినియాకోవా (చెక్) ద్వయం గెలుచుకుంది. తుది పోరులో ఈ జోడీ 6-2, 6-7 (4), 6-3 తేడాతో సీ సు వీ (చైనీస్ తైపీ), ఒస్తాపెంకో (లాత్వియా) జంటపై విజయం సాధించింది. మ్యాచ్‌లో టౌన్సెండ్, సినియాకోవా జోడీ 4 ఏస్‌లు, 32 విన్నర్లు కొట్టింది.ఈ విజయంతో టౌన్సెండ్-సినియాకోవాకు 8,10,000 ఆస్ట్రేలియన్ డాలర్లు (రూ. 4 కోట్ల 41 లక్షలు)... సు వీ, ఒస్తాపెంకోకు 4,40,000 డాలర్లు (రూ. 2 కోట్ల 39 లక్షలు) నగదు బహుమతి దక్కింది.సినియాకోవాకు కెరీర్‌లో ఇది 10వ గ్రాండ్‌స్లామ్ మహిళల డబుల్స్ టైటిల్. గతంలో ఆమె బార్బోరా క్రెజికోవా (చెక్ రిపబ్లిక్)తో కలిసి 2022, 2023లో ఆస్ట్రేలియన్ ఓపెన్.. 2018, 2021, 2024లో ఫ్రెంచ్ ఓపెన్... 2018, 2022, 2024లో వింబుల్డన్ టోర్నీ.. 2022లో యూఎస్ ఓపెన్ మహిళల డబుల్స్ టైటిల్‌ను గెలిచింది.

**తొలి ప్లేయర్ గా బెర్నెట్ ఘనత**

ఆస్ట్రేలియన్ ఓపెన్ జూనియర్ గ్రాండ్‌స్లామ్ టోర్నీలో బాలుర సింగిల్స్ టైటిల్ ను హెన్రీ బెర్నెట్ సాధించాడు. తద్వారా ఈ టైటిల్ నెగ్గిన తొలి స్విట్జర్లాండ్ ప్లేయర్‌గా హెన్రీ బెర్నెట్ గుర్తింపు సాధించాడు. ఈ సింగిల్స్ ఫైనల్ లో బెర్నెట్ 6-3, 6-4తో బెంజమిన్ విల్‌వెర్త్ (అమెరికా)ను ఓడించాడు.

# వీరమల్లుపై ఔరంగజేబు కత్తి దూసేదిలా!

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ కథానాయకుడిగా పీరియాడిక్ చిత్రం హరిహర వీరమల్లు భారీ అంచనాల మధ్య తెరకె క్కుతోన్న సంగతి తెలిసిందే. ఇప్పటికే పవన్ కళ్యాణ్ వీరమల్లు లుక్ ఆద్యంతం ఆకట్టుకుంది. టీజర్ లో పవన్ వారియర్ పాత్రలో అదరగొట్టాడు. పవన్ కళ్యాణ్ఆహార్యం, కత్తి దూసే సన్నివేశాలు ఆద్యంతం హైలైట్ అయ్యాయి. దో పీడికి గురవుతోన్న పేదవాడి కోసం యోధుడి ఎలాంటి తిరిగుబాటుకు పిలుపునిచ్చాడు? అన్నది ఆద్యంతం ఆకట్టుకుంది.దొంగలపై దొర ఎలా తిరగబడ్డాడు? అన్నది టీజర్ లో చెప్పేసారు. ఇందులో మొఘల్ చక్రవర్తి పాత్రలో బాబి డియోల్ నటిస్తున్నట్లు టీజర్లో రివీల్ చేసారు. అయితే ఆ పాత్రను టీజర్ లో హైలైట్ చేయలేదు. దీంతో ఆ పాత్ర గెటప్ ఎలా ఉంటుందనే ఆసక్తి అందరిలో మొదలైంది. తాజాగా బాబిడియోల్ జన్మదినోత్సవాన్ని పురస్క రించుకుని నేడు అతడి ఫస్ట్ లుక్ పోస్టర్ రిలీజ్ చేసారు. మొఘల్ చక్రవర్తి పాత్రలో బాబి డియోల్ ఓదిగిపోయాడు.ఇందులో అతడు ఔరంగజేబు రోల్ పోషిస్తున్నాడు. అతడి ఆహార్యంలో ఒదిగిపోయాడు. ఆహార్యంలోనే రాజసం ఉట్టిపడుతుంది. జౌరంగజేబు గెటప్, దుస్తుల్లో కత్తి దూస్తోన్న వైనం...చుట్టూ తన సామ్రాజ్యంతో దాడికి సన్నద మవుతోన్న వైనం హైలైట్ అవుతుంది. ప్రస్తుతం ఈ పోస్టర్ నెట్టింట వైరల్ అవుతుంది. యానిమల్ తర్వాత బాబి డియోల్ కి పడిన మరో మంచి పాత్ర ఇది. మొఘల్ సామ్రాజ్యంలో ఔరంగజేబు పాత్ర ఎంతో కీలకమైనది.మరి ఈ పాత్రను సినిమాలో ఎంత వరకూ డ్రెమటైజ్ చేసారో చూడాలి. అలాగే సినిమా రిలీజ్ తేదీని పోస్టర్ లో చిన్నగా ఓ మూలన హైలైట్ చేసారు. ప్రస్తుతం ఈ సినిమా ఇంకా షూటింగ్ దశలోనే ఉంది. మార్చి 28న రిలీజ్ చేస్తున్నట్లు ప్రకటించారు. కానీ షూటింగ్ డిలే కారణంగా వాయిదా పడుతుందనే ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలో పోస్టర్ కార్నర్ లో రిలీజ్ తేదీని వేయడం ఆసక్తికరం.




# కల్కి2.. కమల్‌తోనే మొదలా?



పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా నాగ్ అశ్విన్ దర్శకత్వంలో రూపొందిన కల్కి 2898ఏడీ సూపర్ హిట్ అయిన విషయం తెలిసిందే. కలెక్షన్స్ పరంగా కూడా కల్కి కొత్త రికార్డులను నెలకొల్పింది. అయితే కల్కి క్లైమాక్స్ లో దీనికి కొనసాగింపు ఉంటుందని చెప్పిన విషయం తెలిసిందే. దీంతో కల్కి2 ఎప్పుడెప్పుడొస్తుందా అని డార్లింగ్ ఫ్యాన్స్ తో పాటూ సగటు సినీ ప్రియులు కూడా ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.డైరెక్టర్ నాగ్ అశ్విన్ ప్రస్తుతం దానికి సంబంధించిన స్క్రిప్ట్ ను పూర్తి చేసే పనిలో ఉన్నారని తెలుస్తోంది. ప్రభాస్ ఎప్పుడైతే సినిమాకు రెడీ అవుతాడో వెంటనే సినిమాను మొదలుపెట్టి ప్లానింగ్ ప్రకారం పూర్తి చేయాలని చూస్తున్నాడు. అంతా ప్రణాళిక ప్రకారం ముందే అనుకుని 2026 ఎండింగ్ కు సినిమాను రిలీజ్ చేయాలని ప్లాన్ చేస్తున్నట్టు తెలుస్తోంది.తాజా సమాచారం ప్రకారం కల్కి సెకండ్ పార్ట్ షూటింగ్ జూన్ మొదటి వారం నుంచి మొదలవనుందని, మొదటి షెడ్యూల్ లో కమల్ హాసన్ పై కీలక సన్నివేశాలను తెరకెక్కించనున్నారని తెలుస్తోంది. కల్కిలో యాస్కిన్ సుప్రీమ్ గా తెరపై కనిపించింది కాసేపే అయినా తన నటనతో ఆ పాత్రకు ప్రాణం పోశాడు కమల్.కల్కి కంటే కల్కి2లోనే తన పాత్ర ప్రధానంగా ఉంటుందని కమల్ ముందు నుంచి చెప్తూనే ఉన్నాడు. ఈ సినిమాకు కర్ణ 3102 బీసీ అనే టైటిల్‌ను పెట్టాలని చూస్తున్నారట. కల్కి సీక్వెల్ గా తెరకెక్కనున్న ఈ సినిమాలో పురాణాల గురించి కూడా ఎక్కువగా చూపించనున్నట్టు తెలుస్తోంది. కల్కి సినిమాను కర్ణుడి పాత్రతో ముగించారు కాబట్టి దానికి సీక్వెల్ గా వస్తున్న ఈ సినిమా కథంతా కర్ణుడి పాత్ర చుట్టూనే తిరుగుతుందనుకోవచ్చు.ఇవన్నీ చూస్తుంటే కల్కి2కు అన్నీ సెట్ అయితే ఎక్కువ టైమ్ లేకుండానే సినిమా పూర్తవుతుందని చెప్పుకోవచ్చు. ప్రభాస్ ఫ్రీ అయిపోయి కల్కి2కు డేట్స్ ఇవ్వడమే బాకీ అన్నట్టుంది పరిస్థితి. కాబట్టి నాగ్ అశ్విన్ చెప్పిన టైమ్ కు సినిమాను రిలీజ్ చేసే అవకాశాలు పుష్కలంగానే ఉన్నాయి. వైజయంతీ మూవీస్ బ్యానర్ పై అశ్వినీదత్ ఈ సినిమాను భారీ బడ్జెట్ తో రూపొందించనున్నారు.కల్కి సీక్వెల్ లో కూడా బాలీవుడ్ నటి దీపికా పడుకొణె కనిపించనుంది. కాకపోతే ఈసారి దీపికా అమ్మ పాత్రలో కనిపిస్తుంది. అమితాబ్ చేసిన అశ్వత్థామ పాత్రను ముగిస్తారా లేదా కొనసాగిస్తారా అన్నది తెలియాల్సి ఉంది. ఏదేమైనా కల్కి2 మొదలవక ముందే అంచనాలను మాత్రం బాగా పెంచేస్తుంది.

# పూజాహెగ్డేకి పోటీగా బాహుబలి అందం!

రాఘవ లారెన్స్ కాంచన-4కి రంగం సిద్ధం చేస్తోన్న సంగతి తెలిసిందే. లారెన్స్ కి కూడా సరైన హిట్ పడి చాలా కాలమవుతోంది. కొత్త ప్రయత్నాలేవి ఫలించలేదు. దీంతో మరోసారి ముని సీక్వెల్ నే నమ్ముకోవాల్సి వచ్చింది. దీనిలో భాగంగా నాల్గవ ఇన్ స్టాల్ మెంట్ ని తెరపైకి తెస్తున్నారు. ఇప్పటికే స్టోరీ సిద్దమైంది. గోల్డ్ మైన్స్ ప్రొడక్షన్స్ నిర్మిస్తుంది. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ పనులు వేగంగా జరుగుతున్నాయి.దీనిలో భాగంగా హీరోయిన్ గా ముంబై బ్యూటీ పూజాహెగ్డేని ఎంపిక చేసినట్లు ప్రచారం జరుగుతోంది. తెలుగు, తమిళ భాషల్లో పూజాకి క్రేజ్ ఉండటంతో? అమ్మడిని ఎంపిక చేసినట్లు తెలుస్తోంది. అయితే ఇందులో మరో హీరోయిన్ కి ఛాన్స్ ఉంది. ఇప్పుడా పాత్ర కోసం బాలీవుడ్ హాట్ బ్యూటీ నోరా పటేహీని తీసుకున్నారుట. లారెన్స్ ఇప్పటికే ఆమెని సంప్రదించి పాత్ర గురించి చెప్పగా అంగీకరించినట్లు తెలుస్తోంది.అలాగే ఈపాత్ర పూజా హెగ్డే పాత్రకు ధీటుగా ఉంటుందని చిత్ర వర్గాలు అంటున్నాయి. లారెన్స్ పక్కన మెయిన్ లీడ్ పూజ అయినా? కథను మలుపు తిప్పే పాత్ర మాత్రం నోరాదే అవుతుందని అంటున్నారు. సినిమాలో ఫ్లాష్ బ్యాక్ లో వచ్చే థ్రిల్లింగ్ సన్నివేశాలు నోరాపైనే ఉంటాయని వినిపిస్తుంది. మొత్తానికి లారెన్స్ నోరా పటేహీకి పెద్ద పీట వేసినట్లే తెలుస్తోంది. నోరా పటేహీ తెలుగు ఆడియన్స్ కి బాగా సుపరిచితమే.బాహుబలిలో ఐటం పాటలో నటించింది. అంతకు ముందు టెంపర్‌లో ఆడిపాడింది. ఆ తర్వాత షేర్, లోఫర్ చిత్రాల్లోనూ మెరిసింది. చివరిగా వరుణ్ తేజ్ నటించిన మట్కాలో నటించింది. నటిగా ఇదే డెబ్యూ చిత్రం ఇక్కడ. కానీ ఈ సినిమా ఫెయిలైంది. అయినా ఆ వైఫల్యాలతో సంబంధం లేకుండా నోరాకి లారెన్స్ ఛాన్స్ ఇవ్వడం విశేషం.



EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM